## తమిళనాడులో శిక్షణ పొందిన
# అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

- స్థానిక మట్టితో పర్యావరణ హిత నిర్మాణాలు
- పశుసంవర్ధక అభివృద్ధికి మేకల షెడ్ల నిర్మాణం
- స్థానిక జాతి మేకల పెంపుద లకు కొత్త ప్రణాళికలు



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు, తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరి ఆరో వెళ్ళు ఎర్త్ ఇన్స్టిట్యూట్ లో శిక్షణ పొందిన స్థానిక ఉద్యోగులు తిరిగి పాల్వంచ వచ్చిన

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 23 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 10

## సిండికేట్ సారథ్యంలో...
# బెల్ట్ షాపుల దండయాత్ర

- బెల్ట్ షాపుల వెనుక సిండికేట్ దందా
- వైన్ షాపుల్లో లేనివి.. బెల్ట్ షాపుల్లో లభ్యం!
- రాత్రింబవళ్లు చలామణి అవుతున్న మద్యం!
- వందల బెల్ట్ షాపులు...
- కోట్ల రూపాయల లావాదేవీలు...
- ప్రజల జీవనాలు ఉచ్చులో...
- ఇంకా... కల్తీ మద్యం అనుమానం !
- జిల్లాను పీడిస్తున్న మద్యం మాఫియా నెట్వర్క్..

కల్తి లిక్కర్ రూపుమాపడం, కొంత మద్యపాన నియంత్రణ, సర్కార్ ఆదాయం పెంచేందుకు ప్రభుత్వ వైన్ షాపులు ప్రారంభమయ్యాయి. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. అధికారికంగా ఉన్న వైన్ షాపుల చుట్టుపక్కల దాదాపు ప్రతి గ్రామం, ఏరియలోనూ అక్రమ బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్ల వెలసిపోతున్నాయి. వైన్ షాపుల్లో దొరకని బీర్, కోటర్లు బెల్ట్ షాపుల్లో మాత్రం రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటున్నాయి. అధికారికంగా మూసివేయాల్సిన చోట్లే మద్యం బహిరంగంగా అమ్మకాలు సాగుతున్నాయి. ఒక పక్క రోజువారీ కూలీలు, చిన్న రైతులు ఈ మద్యపు బారిన పడి జీవితాలు నాశనం చేసుకుంటే, మరో పక్క కోట్ల రూపాయల లావాదేవీలు సిండికేట్ జేబుల్లోకి వెళ్తున్నాయి. కోట్ల రూపాయల లావాదేవీలు, వందల బెల్ట్ షాపులు, వెనక సిండికేట్ మాఫియా.. ఇవి కలిసి జిల్లాలను




10 లో..

మద్యం వ్యసనపు ఉచ్చులో పడేస్తున్నాయి. నియంత్రణ మాటలతో ప్రభుత్వం ఒక వైపు మాట్లాడుతుంటే, వాస్తవం మాత్రం అధికారుల అండదండలతో.. సిండికేట్ సారథ్యంలో.. బెల్ట్ షాపుల దండయాత్రే కొనసాగుతుంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## సింగరేణి కార్మికులకు...
# 34 శాతం లాభాల వాటా




- హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన వాటా వివరాలు
- 6,394 కోట్ల నికర లాభాల్లో.. 819 కోట్లు ఉద్యోగుల బోనస్ కి కేటాయింపు
- సగటున ఒక్కో ఉద్యోగికి రూ.1.95 లక్షలు, కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500
- గత ఏడాదితో పోలిస్తే ఒక్కో ఉద్యోగికి రూ.8,289 అధికం

2 లో...

## లాభాలు ఎగిసినా...
# బోనస్ దిగజారుతోంది!?

- లాభాలు పెరిగినా బోనస్ లెక్కల్లో తేడా..
- కొత్త ప్రాజెక్టుల పేరిట వేల కోట్లు మళ్లింపు
- 23 ఏళ్ళు గా ఎన్నడు లేని ఆనవాయితి..
- గత 2 సంవత్సరాల నుండి కాంగ్రెస్స్ కొత్త కోత..?
- 2023–24లోనూ, 2024–25లోనూ పక్కన పెట్టిన నిధులపై లెక్కలు లేవని ఆరోపణలు



- మొత్తం నికర లాభాలపై బోనస్ కేటాయించాలని డిమాండ్
- కనీసం 50 – 50 అయిన పంచాలని హితవు

2 లో...

## తమిళనాడులో శిక్షణ పొందిన అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం



(మొదటి పేజీ తరువాయి...)

తిరుపతయ్య ( ఎం జి ఎం ఆర్ .ఇ.జి.ఎస్ ),ఈ సి కార్తీక్( ఏ ఈ _ పి ఆర్) హేమంత్ కుమార్ హౌసింగ్ ఏఈ సోమవారం కలెక్టర్ ను కలిసి, శిక్షణలో నేర్చుకున్న ముఖ్య విషయాలను వివరించారు.ఈ శిక్షణలో పర్యావరణానికి హాని కలగకుండా, స్థానికంగా లభించే మట్టిని వినియోగించి గ్రామాల్లో అవసరాలకు అనుగుణంగా భవన నిర్మాణాలు చేయడం, అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడం లాంటి అంశాలను అభ్యసించారు.ఈ విధానం ద్వారా కొత్తగూడెం జిల్లాలో లభించే మట్టిని వినియోగించి, పర్యావరణానికి అనుకూలంగా, ఉపాధి సృష్టించే విధంగా గ్రామపంచాయతీలలో అంగనవాడి భవనాలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్సులు, ఎస్ ఎస్ జి వర్క్ షెడ్లు, కాంపౌండ్ వాల్లు, పశువుల పాకలు, మేకల /గొర్రెల పాకలు, పౌల్ట్రీ షెడ్లు వంటి నిర్మాణాలను చేపట్టాలని కలెక్టర్ శిక్షణ పొందిన అధికారులకు సూచించారు, అదేవిధంగా, మేకల షెడ్డు నిర్మాణానికి సంబంధించిన నమూనాను పరిశీలించి, వీలైనంత తక్కువ ఖర్చుతో మెరుగైన నాణ్యమైన మేకల షెడ్లను నిర్మించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు, స్థానిక జాతి మేకల అభివృద్ధి కోసం మంచి జాతి మేకల పోతులను ఎంపిక చేసి, ఏదైనా ఒక గ్రామంలో ఐదు పోతులను పంపిణీ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశానికి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, పశువైద్యులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ సంతోష్, డాక్టర్ బాలకృష్ణ తదితరులు హాజరయ్యారు.

# సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన రూ.6,394 కోట్ల నికర లాభాల్లో నుండి కొత్త ప్రాజెక్ట్ ల కోసం రూ. 4,304 కోట్లను కేటాయించగా, మిగిలిన రూ. 2,360 కోట్ల నుండి 34 శాతం అంటే రూ.819 కోట్లను లాభాల వాటా బోనస్ గా కేటాయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ బోనస్ ద్వారా సుమారు 41 వేల మంది ఉద్యోగులకు ఒక్కొక్కరికి సగటున రూ.1.95 లక్షలు అందనున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఒక్కో కార్మికుడికి రూ.8,289 అధికంగా రావడం విశేషమని అధికారులు తెలిపారు. గతేడాది 33 శాతం లాభాల వాటా కింద రూ.763 కోట్లు కేటాయించగా, ఈసారి 34 శాతం బోనస్ కింద రూ.819 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మరోవైపు సింగరేణిలో పనిచేస్తున్న 30 వేల కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 బోనస్ కేటాయించారు. గతేడాది తొలిసారిగా 5,000 రూపాయల బోనస్ ఇవ్వగా, ఈసారి మరో 500 పెరిగింది.

### ››› తెలంగాణ బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కేలా చర్యలు – సీఎం

సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తెలంగాణలోని అన్ని బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు వెళ్లిన సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను తిరిగి సింగరేణి ఆధీనంలోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, “దేశానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి ప్రైవేటు కంపెనీలకు ధీటుగా నిలబడాలి. మార్కెట్లో తక్కువ ధరకు బొగ్గు అందించే స్థాయికి సింగరేణి ఎదగాలి” అని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

### ››› విస్తరణ, ఖనిజ రంగంలో కొత్త అడుగులు – ఉప ముఖ్యమంత్రి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, సింగరేణి ఖనిజరంగంలో విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులను సాధించాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులకు రూ.4,034 కోట్లను కేటాయించడం జరిగిందని, ఇది సంస్థ భవిష్యత్తు విస్తరణకు ఉపయోగపడుతుందని వివరించారు. సింగరేణి అభివృద్ధికి ఉద్యోగులు, కార్మిక సంఘాలు సహకరించాలని, ప్రభుత్వ ప్రణాళికలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### ››› కొత్త ప్రాజెక్టుల దిశగా యాజమాన్యం అడుగులు ; సిఎండి బలరాం

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంస్థ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే ఒడిశా రాష్ట్రంలోని నైని బ్లాక్ ను సాధించామని, త్వరలోనే కొత్త బొగ్గు బ్లాకులను కూడా సంస్థ అధీనంలోకి తెస్తామన్నారు. విస్తరణ ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రభుత్వ అనుమతులు సిద్ధమవుతున్నాయని, సింగరేణి భవిష్యత్తులో మరింత బలంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టీయూసీ నాయకులు, అధికారుల సంఘాల ప్రతినిధులు, సింగరేణి డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు కూడా పాల్గొన్నారు.

## లాభాల బోనస్ చరిత్ర.. 2000 నుంచి ఇప్పటి వరకు

సింగరేణిలో లాభాల వాటా బోనస్ ప్రక్రియ 1999-2000లోనే ప్రారంభమైంది. అప్పట్లో సంస్థ రూ.300 కోట్ల లాభాలు సాధించగా, 10 శాతం బోనస్ కింద రూ.30 కోట్లు కేటాయించారు. ఒక్కో ఉద్యోగికి కేవలం రూ.2,782 మాత్రమే లభించింది. ఆ సమయంలో సింగరేణి ఉద్యోగుల సగటు జీతం రూ.8,500 ఉండేది. 2000-01లో ఒక్కో కార్మికుడికి రూ.805 చొప్పున బోనస్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఉద్యోగుల సగటు జీతం రూ.1.7 లక్షలకు పెరగడం విశేషం. గతేడాది 33 శాతం బోనస్ కింద ఒక్కో ఉద్యోగికి రూ.1.87 లక్షలు ఇవ్వగా, ఈసారి 34 శాతం బోనస్ కింద రూ.1.95 లక్షలు లభించనున్నాయి. ఈ మార్పు సింగరేణి అభివృద్ధి ప్రస్థానాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.

# లాభాలు ఎగిసినా.. బోనస్ దిగజారుతోంది!?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**సిరుల మాగణి సింగరేణిలో గత రెండేళ్లుగా రికార్డ్ స్థాయిలో లాభాలు ఎగిసినా.. కార్మికులకు పంచె లాభాల బోనస్ మాత్రం ఆ స్థాయిలో అందకా దిగజారింది. కొత్త ప్రాజెక్టుల పేరిట వేల కోట్లు పక్కన పెట్టి, మిగిలిన మొత్తంలోనే శాతం లెక్కించడం వల్ల నిజమైన వాటా కార్మికులకు అందడం లేదని సంఘ నాయకులూ ఆరోపిస్తున్నారు. సింగరేణిలో లాభాల బోనస్ ఎప్పటి నుంచో మొత్తం లాభాల మీదే శాతం లెక్కించి కార్మికులకు వాటా కేటాయించేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లెక్కల పద్ధతిలో మార్పు వచ్చిందని కార్మిక వర్గాలు అంటున్నాయి. వాస్తవానికి సింగరేణిలో లాభాల వాటా బోనస్ ప్రక్రియ 1999-2000లోనే ప్రారంభమైంది. అప్పట్లో సంస్థ రూ.300 కోట్ల లాభాలు సాధించగా, 10 శాతం బోనస్ కింద రూ.30 కోట్లు కేటాయించారు. ఒక్కో ఉద్యోగికి కేవలం రూ.2,782 మాత్రమే లభించింది. ఆ సమయంలో సింగరేణి ఉద్యోగుల సగటు జీతం రూ.8,500 ఉండేది. 2000-01లో ఒక్కో కార్మికుడికి రూ.805 చొప్పున బోనస్ అందింది.

సాంప్రదాయం మార్చిన కాంగ్రెస్..

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన నటి నుండి ఈ సాంప్రదాయాన్ని కొంత షరతులతో అమలుచేస్తోంది. సంస్థ ప్రతి ఏడాది ఆర్జించిన లాభాల వాట నుండి కొంత కార్మికులకి పంచడం 25 ఏళ్ళుగా కొనసాగుతున్న ప్రక్రియ. సుమారు 23 సంవత్సరాల వరకు సంస్థ ఆర్జించిన మొత్తం నికర లాభాల నుండి ప్రకటించిన శాతం వరకు కార్మికులకి ఇవ్వడం జరుగుతోంది. కాని 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.4,701 కోట్ల నికర లాభాలు సాధించింది. అందులో నుండి వ్యాపార విస్తరణ కోసం రూ. 2,289 కోట్లను కేటాయించి, మిగిలిన రూ. 2,412 కోట్ల నుండి అప్పుడు బోనస్ 33 శాతం కింద రూ.763 కోట్లు కేటాయించారు. ఒక్కో ఉద్యోగికి సగటున రూ.1,87,321 చొప్పున లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ రూ.6,394 కోట్ల నికర లాభాలు సాధించింది. కానీ అందులో రూ. 4,034 కోట్లు కొత్త ప్రాజెక్టుల పేరిట ముందుగానే పక్కన పెట్టి, మిగిలిన రూ.2,360 కోట్లలోంచే 34 శాతం బోనస్ గా ఈ ఏడాది కేటాయించారు. దీంతో బోనస్ మొత్తంలో పెరుగుదల కనిపించినా, నిజంగా రావలసిన లాభాల వాటా ఉద్యోగులకు అందకపోవడమే అన్యాయమని కార్మిక సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

### ››› సింహభాగం కొత్త ప్రాజెక్టులకే..

ఈసారి సంస్థ లాభాలు భారీగా పెరిగి గత ఆర్థిక సంవత్సరం కంటే 36 శాతం వృద్ధితో రూ.6,394 కోట్లకు చేరినా, పెద్ద భాగం కొత్త ప్రాజెక్టుల పేరిట మళ్లించడంతో బోనస్ లెక్కల్లో పూర్తి లాభాలు ప్రతిఫలించలేదని కొన్ని వర్గాలు విమర్శిస్తున్నాయి. కార్మికులు చెమటోడ్చి సంపాదించిన లాభాల్లో కొంత భాగం కంపెని అభివృద్ధి ఖర్చులకు వెళ్ళడమే సహజమని అంగీకరిస్తూనే.., “నికర లాభాల మొత్తాన్ని పారదర్శకంగా చూపించి, దానిపై శాతం బోనస్ కేటాయించాలి. కానీ విస్తరణ ప్రణాళికకు ఎక్కువమేర పక్కన పెట్టి మిగిలిన కొద్ది మొత్తంలోనే శాతం లెక్కించడం కార్మికులకు అన్యాయం, లాభాల బోనస్ అసలు ఉద్దేశాన్ని వక్రీకరించడం” అని సంఘాల నాయకులు మండిపడుతున్నారు. కనీసం మొత్తం నికర లాభంలో సగం వంతు విస్తరణ ప్రణాళికకు కేటాయించి మిగిలిన దాంట్లోనైన కార్మికులకులాభాల బోనస్ గా ప్రకటిస్తే బాగుంటుందని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో.. 2023-24, 2024-25లో ప్రాజెక్టుల పేరిట పక్కన పెట్టిన రూ. 6,323 కోట్ల రూపాయలను యాజమాన్యం ఎక్కడ, ఎలా వినియోగించిందన్న దానిపై కూడా ఎలాంటి లెక్కలు చూపడం లేదని, ఆ మొత్తాలు ఎక్కడ ఉన్నాయో వెల్లడించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోందని కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.


## హక్కులను మసకబారుస్తున్నారు..



**కల్వకుంట్ల కవిత (ఎస్ఎంఇడబ్ల్యుయు, హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు)**

సింగరేణి కార్మికులు చెమటోడ్చి సంపాదించిన లాభాల్లో నిజమైన వాటా వారికి రావాలి. కానీ యాజమాన్యం, ప్రభుత్వం లెక్కలలో మార్పులు చేసి కార్మికుల హక్కులను మసకబారుస్తున్నాయి. ఒకవేళ అభివృద్ధి ప్రాజెక్టులకే డబ్బులు మళ్లిస్తున్నామంటే, ఆ మొత్తాల ఖర్చు వివరాలు ఎక్కడ..? కార్మికుల శ్రమతో వచ్చిన లాభాలు పారదర్శకంగా చూపించకుండా, మిగిలిన మొత్తంలోనే బోనస్ లెక్కించడం అన్యాయం. కార్మికుల హక్కు కోసం మేము ఎప్పటికీ పోరాడుతాం..

## భారీ స్థాయిలో ఉద్యమం ...



**రియాజ్ అహ్మద్ (ఎస్ఎంఇడబ్ల్యుయు, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి)**

సింగరేణి లాభాలు కార్మికుల చెమట ఫలితం. ఆ లాభాల్లో కనీసం సగం వంతు అయిన కార్మికులకి ఇవ్వాలి. కానీ ప్రభుత్వం, యాజమాన్యం కొత్త ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు పక్కన పెట్టి కార్మికులకు తక్కువ వాటా కేటాయించడం తీవ్ర అన్యాయం. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో కూడా ఎక్కడ ఖర్చు చేశారో లెక్కలు చూపించకుండా డబ్బులు ఎక్కడ మాయం చేశారో తెలియజేయకపోవడం కార్మికులను అవమానపరిచే చర్య. ఈ తీరుతెన్నులు కొనసాగితే భారీ స్థాయిలో ఉద్యమాలు తప్పవు. కార్మికుల హక్కు కోసం ఏ స్థాయికైనా పోరాడతాం.

# శ్రద్ధ, భక్తులతో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు

- తొలి రోజు బాలాత్రి పుర సుందరిదేవి అవ తారంలో కనకదుర్గమ్మ
- అమ్మను ఆరాధిస్తే సంతానం ఆరోగ్యంగా ఉన్నతంగా తీర్చిదిద్దబడ తారు.... ఆలయ అర్చకులు కొలిచిన పుండరీకాక్ష,





**అశ్వారావుపేట, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ కనకదుర్గ అమ్మవారు తొలి రోజు సోమవారం బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం, శ్రీకన్య కాపరమేశ్వరిఆలయం, శ్రీకోదండరా మాలయం, గుర్రాల చెరువు గ్రామశి వారులో స్వయంభువుగా వెల సిన శ్రీ కనకదుర్గ ఆలయంతో సహా పలు ఆల యాలలో భక్తులు అమ్మవారికి ఘనం గా పూజలు నిర్వహించారు. నిర్మల మైన మనసుకు నిత్య సంతోషానికి గుర్తు బాలా త్రిపుర సుందరి దేవి.. కె పుండరీ కాక్ష సాయిబాబాఅలయం వద్ద అర్చకులునిర్మలమైన మనసుకు నిత్య సంతోషానికి చిన్నపిల్లలు గుర్తుని బాల్యందైవత్వంతో సమానమని నిరూ పించేందుకే అమ్మవారి ఈ బాల రూపం ధరించిందని సంతానం లేని వారికి ఈ అమ్మసంతాన సౌభాగ్యంక ల్పిస్తుందనిసాయిబాబా మందిరం వద్ద దేవిశరవన్ననవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన అమ్మవా రిఉత్స వమూర్తి వద్ద ప్రత్యేకపూజలుని ర్వహిస్తున్నకెపుండరీకాక్ష అన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి విశి ష్టతను భక్తులకు వివరిస్తూ దేవి శర వన్న వరాత్రు లు ఉత్సవాలలో అమ్మ వారిని తొలిరోజు బాల త్రిపుర సుందరీ దేవి అలంకారం లో పూజించడంజరు గుతుందని బాల అంటే చిన్నపిల్ల అని అమ్మ వారు చిన్నపిల్లల రూపంలోవ స్తుందన్నారు. ఈ అవతారంలో అమ్మ ను కొలిచి ధ్యానిస్తే మన సంతానం ఏ ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉన్నతంగా తీర్చిదిద్దబడతారని అమ్మ వారి శక్తిని ఒకేసారివిపసించడం కాకుండా క్రమం గా చిన్న శక్తి నుంచి పెద్దశక్తి వరకు కొలిచే ఈ నవరాత్రి ఉత్సవాలలో బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన మొదటి ఆరాధన అ న్నారు. పూజలు అనంతరం భక్తులకు శ్రీ షిర్డీ సాయి సేవాసమితి ఆధ్వర్యంలో గుజ్జా సత్యనారాయణ, జ్యోతి దంప తుల సహకారంతో అన్నదాన సమారా ధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు పంబి హరిబాబు, మంగ దొడ్డి మురళీకృష్ణ,కేతధనరాజు, సుమ దేవి, ముళ్ళపూడి సూరిబాబు, విమల శ్రీదేవి, లక్కీరెడ్డి కృష్ణారెడ్డి పృధ్వీ, ఆనంద్,భవాని, సాయి,అరుణ, రమా దేవి, స్వప్న, గౌరీ, ముక్కు శ్రీనివాస్, శైలజ, బమ్మిడి అప్పారావు, శాంతకు మారి, పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి నవరాత్రుల పూజలు







**చర్ల, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** దసరా పండుగను పుర స్కరించుకుని చర్ల మండలంలో సోమ వార ం మండల పరిధిలోని గొల్లకట్ట ,పాతచర్ల , చిన్న ఇంద్రకీలాద్రి దేవాలయంలో అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రుల పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తొలుత గోదావరి నదిలోని నీటిని భక్తులు తీసుకొని వచ్చి చిన్న ఇంద్రకీలాద్రిలో కొలువుదీరిన దుర్గామాత ఉత్సవ విగ్రహానికి నదీ జలాలతో అభిషేక నిర్వహించారు.హిందువుల ప్రధాన పండుగలలో విజయ దశమి ఒకటి దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు . విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శరన్నవ రాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. తొలి మూడు రోజులు పార్వతిగా, తర్వాతి మూడు రోజులు లక్ష్మీగా, చివరి మూడు రోజులు సరస్వతిగా ఆరాధిస్తారు. నవరాత్రుల్లో దేవిని పూజిస్తే పది జన్మల పాపాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకం. శరన్నవరాత్రులు నవదు ర్గల అలంకారంలో పరాశక్తి దర్శనమిస్తుంది.

## అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో పోషణ మాసం సంబరాలు



**దమ్మపేట, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం,బాలరాజు గూడెం పంచాయతీ, జగ్గారం పంచాయతీ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు కోసం సోమవారం పోషణ మాసం సంబరాలు పట్వారిగూడెం సర్కిల్ సూపర్వైజర్ ఎం. విజయలక్ష్మి నేతృత్వం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం మరియు న్యూట్రిషన్ ఫుడ్ గురించి అవగాహన కల్పించడం జరిగిందని,గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరమైన ఆహారం గురించి అవగాహన పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రశ్న వేడుక నిర్వహించామని, గర్భిణీ స్త్రీలకు శ్రీమం తాల ఉత్సవం నిర్వహించడం జరిగినదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రెండు పంచాయతీల సూపర్వైజర్స్ మరియు అంగన్వాడీ టీచర్లు కూడా పాల్గొని, గర్భిణీ స్త్రీల శారీరక ఆరోగ్యం, పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్యక్ర మం గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై గొప్ప ప్రభావం చూపుతుందని , సమాజంలో ఆరోగ్య సంబంధిత అవగాహన పెంచడానికి మరింత సహాయపడుతుందని అన్నారు.

## భారీ వర్షం ఉప్పొంగిన వాగులు

**గుండాల ప్రజా జ్యోతి 22.** పొద్దస్తూ ఎండ తీవ్రత సాయంత్రం ఒక్కసారిగా మార్పు పొద్దు పోయాక గంట పాటు భారీ వర్షం కురిసింది సోమవారం సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు భారీ వర్షం కురియడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి ఒక్కసారిగా వాతావరణం మారి వర్షం కొరియడంతో ప్రజలంతా ఒక్కరి బిక్కిరి అయ్యారు వర్షంతో పాటు ఉరు ములు మెరుపులు, పిడుగులు ప్రజలను ఉలిక్కిపడేలా చేశాయి ఈ ఏడాది కురి సిన భారీ వర్షాలలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షం అత్యధికంగా కురి సింది అనే చెప్పవచ్చు ఈ భారీ వర్షానికి మండలంలోని అనేక వాగులు వరదలు పొంగి ప్రవహించడంతోపాటు చిన్న చిన్న కాలువలు వాగుల ప్రవహిస్తూ ఉన్నాయి వర్షానికి ముందే కరెంటు పోవడంతో వర్షం ఉరుములు మెరుపులు, పిడుగులతో ప్రజలు భయపడ్డారు భారీ వర్షం కారణంగా చేతికందిన మొక్కజొన్న అనేకచోట్ల నేలరాలింది మొక్కజొన్న కంకి ముదిరే పాకంలో కర్ర బరువుతో పాటు భారీ వర్షం కారణంగా నేలరాలడంతో రైతన్నలు లబోదిబోమంటున్నారు

## పంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలి



**చంద్రుగొండ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ పంచాయతీల అయ్యన్నపాలెం, ఇమ్మడి రామయ్య బంజర, శ్రీనగర్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు రాయి.రాజా మాట్లాడుతూ పంచాయితీలో పన్నులు వసూలు చేయడం తప్ప ప్రజలకు కల్పించవలసిన సౌకర్యాలలో బ్లీచింగ్, సానిటైజేషన్ వర్క్, మంచినీరు, వీధిలైట్లు, సీసీ రోడ్డు ఏర్పాటు చేయడంలో పంచాయతీ విఫలం చెందిందని వెంటనే స్పందించి సౌకర్యాలు కల్పించాలని లేని పక్షాన పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నిరసన తెలుపుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు విప్పర్ల. పెద్ద వెంకటేశ్వర్లు, భేతి. వంశీకృష్ణ, అలవాల్, మున్ని, గంజాయి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలిత పరమేశ్వరి ఆలయంలో జడ్జి శివ నాయక్ ప్రత్యేక పూజలు



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని శ్రీ లలిత పరమేశ్వరి ఆలయంలో జడ్జి శివ నాయక్ పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో కలిసి ఆ ఉత్సవాన్ని తిలకించారు.

## ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం

**కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రజాజ్యోతి :**నేడు కొత్తగూడెం మున్సిపాలిటీ లో కూలిలైన్ మరియు గాజులరాజం బస్తీని అనుసందానిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు 10 వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాప్రభుత్వ ఆయుర్వేద వైద్యుల చే ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడుతుంది ఈ శిబిరం నందు బీపీ, మధుమేహం, కీళ్ల నొప్పులు, ఆయాసం, దగ్గు జలుబు ఇంకా ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు, స్త్రీ సంబంధిత వ్యాధులకు మందులు ఉచితంగా ఇవ్వబడును . కావున ప్రజల ఈ సదవకాశంను వినియోగించుకోవాలని ఆయుర్వేద వైద్య నిపుణులుతెలియపరిచినరు.

## బతుకమ్మ..బతుకమ్మ..ఉయ్యాలో

- అటుకుల బతుకమ్మతో ఆడపడుచుల సంబరాలు

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి:** ప్రజలు ఎంతో వైభవోపేతంగా నిర్వహించుకొనే బతుకమ్మ సంబురాల్లో రెండో రోజైన ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజు ప్రకృతి స్వరూపిణి అయిన గౌరమ్మను అటుకుల బతుకమ్మ'గా ఆడపడుచులు ఆరాధిస్తారు. ఈ రోజున ప్రధానంగా నివేదించేవి అటుకులు కాబట్టి ఆ పేరుతో అమ్మనుపిలుస్తారు.మహిళలు వివిధ రకాల పూలతో రెండు ఎత్తులలో గౌరమ్మను పేర్చి ఆటపాటలతో వేడుక చేసుకుంటారు. బెల్లం, అటుకులు, సప్పిడి పప్పుతో చేసిన ప్రసాదాన్ని నివేదిస్తారు. అశ్వారావుపేటలోని కన్యకపరమేశ్వరి ఆల యం, క్రీ కోదండరామాలయం, డ్రైవర్స్ కాలనీలోని కనకదుర్గమ్మ ఆలయం.జంగారెడ్డిగూడెం రోడ్ లో శ్రీ షిర్డీసాయిబాబా మందిరం వద్ద బతుకమ్మ పండుగలో బాగంగా రంగురంగుల పూలను సిద్ధం చేసుకొని గౌరమ్మను పేర్చి పాటలు పాడుతూ నృత్యం చేస్తూ రెండవరోజు అటుకుల బతుకమ్మతో ఆడపడుచులు సంబురాలు చేసుకున్నారు.





# కొత్తగూడెంలో సింగరేణి విశ్రాంతి ఉద్యోగి హత్య



**కొత్తగూడెం (క్రైం), సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ఏరియాలో సోమవారం రాత్రి సంచలనం రేపే ఘటన జరిగింది. గుబ్బల రామ్మోహన్ రావు (62) అనే సింగరేణి విశ్రాంతి ఉద్యోగిని గుర్తు తెలియని ఇద్దరు దుండగులు దారుణంగా హత్య చేశారు. రామ్మోహన్ రావు తన ఇంటి వద్ద ఉండగా దుండగులు విచక్షణారహితంగా దాడి చేశారు. తలపై బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే రక్తపు మడుగులో ప్రాణాలు కోల్పోయాడు. అయితే సుమారు 9 : 15 నిమిషాల ప్రాంతంలో ఈ సంఘటన జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహ్మాన్, త్రీ టౌన్ సీఐ శివ ప్రసాద్, వన్ టౌన్ సిఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. హత్య వెనుక కారణాలు ఏంటన్నది ఇంకా స్పష్టత రాలేదు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తును వేగవంతం చేయడానికి డాగ్ స్క్వాడ్ బృందాన్ని కూడా రంగంలోకి దించారు.

# టీచర్ జయలక్ష్మి కీ ప్రగాఢ సానుభూతి



**పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఇల్లందుల పాడు తండా గ్రామ పంచాయతీ లో విధులు నిర్వహిస్తున్ టీచర్ జయలక్ష్మి సోమవారం రోజు హైదరాబాద్‌లో కన్నుమూసిన విషయం తెలిసి స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె మృదుస్వభావం,సేవా భావం గ్రామంలో అందరికీ ఆదర్శంగా నిలిచాయి.ఆమె మరణం గ్రామానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.జయలక్ష్మి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తున్నము.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భ్రమరాంబ అమ్మవారు బాలా త్రిపురసుందరి అలంకారంలో దర్శనం





**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 22,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లో గల ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మొదటి రోజున భ్రమరాంబ అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సన్నిధిలో కుంకుమ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.అమ్మవారికి మాలధారణలు అధిక సంఖ్యలో భక్తులు చేసి శరణాగతులయ్యారు. అనంతరం ఆలయంలో అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. అమెరికా వాసి వినయ రజనీ కాంత్,అభ్యన్ కుటుంబం కుమారుడు పుట్టినరోజు సందర్భంగా మహా అన్నప్రసాదాన్ని సమర్పించారు.గ్రామస్థులు, సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ ఉత్సవాల్లో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, గుజ్జా పూర్ణచంద్రరావు, మాయర కృష్ణయ్య, నల్లవెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

- దసరా ఉత్సవాల్లో బతుకమ్మ – మహిళా శక్తి, ఐక్యతకు ప్రతీక
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు, తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలోజల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, బీసీ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి బతుకమ్మ పూజలో పాల్గొన్నారు.బతుకమ్మ పాటలతో ప్రాంగణం అంతా మార్మోగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక అని ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను, పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అన్నారు.స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి, ప్రతిభతో కుటుంబ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని, ఇలాంటి సాంప్రదాయ పండుగలు మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో, పరస్పర ఐక్యతను బలపరచడంలో తోడ్పడతాయన్నారు ,తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, గ్రామీణ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ దిశగా పలు చర్యలు చేపడుతుందని, అందులో బతుకమ్మ పండుగ ప్రత్యేక స్థానం కలిగి ఉంది అని, ప్రతీ ఒక్కరూ ఈ పండుగను పర్యావరణ హితంగా, సమైక్యతతో జరుపుకోవాలి అని కలెక్టర్ కోరారు,ఈ వేడుకలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలతా లేనినా, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మెప్మా పీడీ రాజేష్, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఐడిఓసి సిబ్బంది , ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిలో సీఎం పిఎఫ్ లెక్కలెక్కడ...?

- అద్దె వాహన డ్రైవర్ల సీఎం పిఎఫ్ లెక్కల్లో గోల్ మాల్?
- 80 మంది డ్రైవర్ల లెక్కలు చూపని వైనం
- ఒక్కో అద్దె వాహనం డ్రైవర్ నుంచి నెలకు వేలల్లో వేతనం నుంచి కట్!
- సీఎం పిఎఫ్ కార్యాలయంలో అంతుచిక్కని డ్రైవర్ల సీఎం పిఎఫ్ వివరాలు?
- ఆందోళన చేపట్టిన కార్మికులు



**ఇల్లందు, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి:** సింగరేణి ఇల్లెందు ఏరియాలో అద్దె వాహన డ్రైవర్ల సీఎం పిఎఫ్ వివరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇల్లందు ఏరియాలోని కోయగూడెం, జెకే ఓసి, జియం కార్యాలయంతో పాటు పలు విభాగాల్లో సుమారుగా 80 మందికి పైగా ఆద్దె వాహన డ్రైవర్లుగా పని చేస్తున్నారు. ఓకే అదే ఒక్కో అద్దె వాహనం డ్రైవర్ నుంచి 12 గంటలు పని చేసే డ్రైవర్ వేతనం రూ. 22500 నుంచి రూ. 10500, 8 గంటలు పని చేసే డ్రైవర్ వేతనం రూ. 22500 నుంచి రూ. 7500, 16 గంటలు పని చేసే డ్రైవర్ వేతనం రూ. 22500నుంచి రూ. 11500లను సీఎం పీఎఫ్ కటింగ్ చేయడం జరుగుతుంది. వాస్తవానికి సియంపిఎఫ్ ను డ్రైవర్ వేతనం నుంచి సగం, వాహన యజమాని సగం కలిపి చెల్లించవలసి ఉంటుంది. కానీ కొంతమంది వాహన యజమానులు, డ్రైవర్లు కలిపి చెల్లిస్తుంటే, మరి కొంతమంది వాహన యజమానులు మాత్రం మొత్తం డ్రైవర్ల వేతనాల నుంచి చెల్లించడం జరుగుతుందని తెలుస్తుంది. ఇలా చేసినటువంటి మొత్తాన్ని కార్మికుడి అకౌంట్ పేరుతో సీఎం పిఎఫ్ కట్టాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా ఇల్లందు సింగరేణి ఏరియాలో అద్దె వాహన డ్రైవర్ల నుంచి వసూలు చేస్తున్న మొత్తం సొమ్మును ఎక్కడ జమ చేస్తున్నారో తెలియక వాహన డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీఎం పిఎఫ్ రీజినల్ కార్యాలయంలో తమ పేర్లతో సీఎం పిఎఫ్ కట్టలేదని విషయాన్ని తెలుసుకుని బెంబేలెత్తిపోతున్నారు. 2022 జూన్ నుంచి ఇప్పటివరకు కార్మికుల పేరు మీద చెల్లిస్తున్న సీఎం పిఎఫ్ నిధి ఏమైందో అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2022 నుంచి 10 మంది, 2023 నుంచి 80 మంది డ్రైవర్ల వద్ద నుంచి సియంపిఎఫ్ కట్ చేయడం జరుగుతుంది. కానీ ఇల్లందు డివిజన్ నుంచి డ్రైవర్ల మస్టర్ల ఆధారంగా కాకుండా బల్క్ గా ప్రతి నెల చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది. డ్రైవర్ల పేరుపై ఉంటే తమకు ఎలాంటి ఇబ్బంది ఉండదని వారు కోరుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే టియుసిఐ యూనియన్ ఆధ్వర్యంలో ఎండి యాకుబ్ షావలి నాయకత్వంలో పలువురు డ్రైవర్లు అధికారులను కలిసి విన్నవించడం విశేషం.

### వెలుగులోకి వచ్చింది ఇలా

సింగరేణి ఇల్లందు ఏరియాలో అద్దె వాహన డ్రైవర్ గా పనిచేస్తున్న వ్యక్తి ఇటీవల కాలంలో మరణించాడు. డ్రైవర్ గా మొత్తం తొమ్మిది నెలలు విధులు నిర్వహించినప్పటికీ అతనికి రావాల్సిన మొత్తం కంటే తక్కువ మొత్తాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. అప్పుడు తోటి డ్రైవర్లు ఆందోళనకు గురై యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా 2022 నుంచి అద్దె వాహన డ్రైవర్లు చెల్లిస్తున్న మొత్తం సీఎం పిఎఫ్ లో నమోదు కాకపోవడం వెలుగు చూసిందని తెలుస్తుంది. ఇలా ఏరియాలో సింగరేణిని నమ్ముకుని ఎంతోమంది కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తూ సీఎం పీఎఫ్ కట్టినప్పటికీ ఆచరణలో మాత్రం అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారం రోజుల్లో లెక్కలు చెబుతామంటున్న అధికారులు ఇటువంటి చిక్కుముడులు విప్పుతారో వేచి చూడాల్సిందే.

### గత 8నెలల క్రితం ఇదే తంతు

గత 8 నెలల క్రితం కాంట్రాక్టు డ్రైవర్ల సియంపిఎఫ్ విషయంలో ఆందోళన చేయగా వారం రోజుల్లో వారి సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన నేటికీ ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగానే ఉందని వారు పేర్కొంటున్నారు. ఈనెల 22న మరల సియంపిఎఫ్ విషయంలో టియుసిఐ, ఐఎన్టియుసి కాంట్రాక్టు విభాగం, ఏఐటియుసి లు కలిసి జియం కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించి తమ ఎకౌంట్లో పైసలు జమ చేయకపోతే సింగరేణి వ్యాప్తంగా నిరసన చేపడుతామని పేర్కొన్నారు. అనంతరం కొంతమంది వాహన ఓనర్లతో కమిటీ ఏర్పాటు చేసి డిసెంబర్ 31 వరకు వారి అకౌంట్లో డబ్బులను జమ చేస్తామని తెలిపారన్నారు.

# బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి పట్టణం, మండల కేంద్రం, గ్రామాల్లో సద్దుల బతుకమ్మ కార్యక్రమాల కోసం తగిన ప్రదేశాలను గుర్తించి, ముందుగానే లైటింగ్, సౌండ్ సిస్టమ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు కావున భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

నదులు, చెరువులు, వాగులు, జలాశయాల వద్ద జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇరిగేషన్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ సమగ్రమైన బందోబస్తు, చర్యలు చేపట్టాలని, రెస్క్యూ టీంలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. అదేవిధంగాఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, అంబులెన్స్, అత్యవసర ఔషధాలను వేడుకల ప్రాంగణాల్లో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు, తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ ప్రత్యేక గుర్తింపు పొందిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలలో కూడా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. శుభ్రత, భద్రత, సాంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి జిల్లా మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఆదర్శ రైతు పోటు రంగారావుకు ఘన సన్మానం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ రైతు విభాగంలో "యూత్ ఫర్ యాంటీ కరప్షన్" సంస్థచే ఎంపికైన ఆదర్శ రైతు పోటు రంగారావుకు భద్రాచలంలో శనివారం ఘన సన్మానం జరిగింది. కాకతీయ ఫంక్షన్ హాల్‌లో మిత్రపక్షాలు, రైతు సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రంగారావును సన్మానించారు.రంగారావు కార్మిక నాయకుడిగా, వ్యవసాయంలో వందలాది ఎకరాల్లో జామాయిల్ సాగు చేసి రాష్ట్ర ప్రభుత్వ అవార్డు అందుకున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఐటిసి టిఎన్టియుసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఐటిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు, టిడిపి, సిపిఎం, టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు, కమ్మ సంఘం సభ్యులు, పరిశ్రమ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొని రంగారావును సత్కరించారు.

## కోతులు, కుక్కల బెడద లేకుండా చూడాలి



**ఇల్లందు, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి:** పట్టణంలో కోతులు, వీధి కుక్కల బెడద లేకుండా చూడాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి ఇల్లందు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ బతుకమ్మల కోసం వార్డులో లైటింగ్, పారిశుద్ధ్యం చేపట్టాలన్నారు. కోతులు విపరీతంగా ఇళ్లలోకి వచ్చి ప్రజలపై దాడులు చేస్తున్నాయని తెలిపారు. మహిళాలు ఇల్లు, ఇంటి బయట పనులు చేసుకోలేని పరిస్థితి ఉందని, కోతులు వారిపై దాడి చేస్తున్నాయని పేర్కొన్నారు. కుక్కలు ఇంట్లోకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని, విధుల్లో ఎటు చూసిన గుంపులు, గుంపులుగా వీధి కుక్కలు ఉంటున్నాయని, కుక్కల వల్ల రబిస్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉన్నందున, వాటి సంచారాన్ని ఆపాలని కోరారు. పై విషయాలపై మున్సిపల్ కమిషనర్ వర్షం పడటం వల్ల కొంత ఆలస్యం అవుతుందని, వర్షాలు తగ్గగానే పూర్తి స్థాయి సానిటేషన్ నిర్వహిస్తామని, అలాగే కోతులు త్వరలోనే చేపడుతామనిషి, కుక్కల కోసం ఇంజక్షన్ వేయిస్తున్నామని ఆ సమస్యను కూడా తీరుస్తామని తెలిపినట్లు ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాలమాలు బాలకృష్ణ, దేశవత్ శ్రీహరి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకులు మైఫా బాలరాజు, కారు నర్సన్న, చెలిమల బాబు, కంది రవి, గోగేలా రాజేష్ పొదిల శ్యామ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మాటేలా రత్నాకర్, దేవరకొండ నవీన్, రాజు పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధం బహిరంగ సభ పోస్టర్ విడుదల



**చర్ల, సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం సోయం రాజారావు ఇంటి ఆవరణలో ఛలో భద్రాచలం సంబంధించి జరిగిన కార్యక్రమంలో చర్ల జేఏసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .ఈ సందర్భగా ఈనెల 28న భద్రాచలంలో జరిగే ధర్మ యుద్ధం బహిరంగ సభ పోస్టర్లను జేఏసీ నాయకులు విడుదల చేసారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో మూడు దశాబ్దాలుగా ఆదివాసీలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాజకీయ రిజర్వేషన్లలో తీవ్రమైన నష్టం జరుగుతుందని జేఏసీ నాయకులు అన్నారు . చర్ల మండలంలోని 26 పంచాయతీల నుండి ఆదివాసీలు ఇంటికొకరు చొప్పున బహిరంగ సభకు హాజరుకావాలని ఆదివాసి అస్తిత్వం కోసం తాడో పేడో తేల్చుకోవాలని ముఖ్యంగా ఆదివాసి నిరుద్యోగ యువత ఈ కార్యక్రమాన్ని స్వయంగా తమ భుజాన వేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు పాయం సత్యనారాయణ, పున్నం రామకృష్ణ,వాసం ముసలయ్య, తాటి రామకృష్ణ , ఇర్పా ప్రకాష్, శ్యామల రామారావు, పూణేం వరప్రసాద్, గొంది లీల ప్రసాద్, బీరబోయిన శేఖర్, ఇర్పరాజు, తుర్రం రాజు,కోరం సూరిబాబు, కంగాల అభిరామ్, బీరబోయిన శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల ఆదాయంలో గిరిజన దివ్యాంగులకు వాటా కేటాయించాలని డిమాండ్



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** జిల్లాలో మంజూరైన ఇసుక ర్యాంపులలో మూడు శాతం నిధులను ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద గిరిజన దివ్యాంగుల సంక్షేమానికి వినియోగించాలని, అలాగే దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారం ప్రత్యేకంగా ఇసుక ర్యాంపులు మంజూరు చేయాలని భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సొసైటీ సెక్రటరీ అన్నం సత్తిబాబు ఆధ్వర్యంలో దివ్యాంగుల పలు సమస్యలపై సోమవారం ఐటిడిఏ పిఓ బి. రాహుల్‌కు మెమోరాండం సమర్పించారు. ప్రస్తుత ఇసుక ర్యాంపులలోనే గిరిజన దివ్యాంగులను సభ్యులుగా చేర్చి, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వారి కుటుంబాల సంక్షేమానికి వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.మెమొరాండం స్వీకరించిన పిఓ ఉన్నతాధికారులతో చర్చించి దివ్యాంగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం, అధికారులు అంకితభావంతో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి సాయిరాం, బుద్ధ శీను, రాజేష్, కృష్ణ చైతన్య, లక్ష్మయ్య, ఆనంద్, కృష్ణకుమారి, దుర్గ, వీరన్న, శివప్రసాద్, ఎన్. శ్రీనివాస్, గడ్డం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రులు ప్రారంభం



**ఆళ్ళపల్లి. సెప్టెంబర్22.ప్రజాజ్యోతి:** మండలంలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మర్కోడు గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలోని మండపంలోని అలంకరించిన మొదటిరోజు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు దర్శించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అందుకున్నారు. మొగుదుపూరం. దయాకర చారి – లక్ష్మీ ప్రసన్న దంపతులు విగ్రహ దాతలు, భవానిసేవ దీక్ష పరులు లక్ష్మిప్రసన్న,మాలధారణ సాయికిరణ్, రాము అమ్మవారి చీరల దాతలు రామడుగుల నరసింహచారి. సావిత్రి దంపతులు పూజా సామాగ్రి అనుమోల వెంకటేశ్వర్లు స్వప్న దంపతులు. పురోహితుల ఖర్చు. తాటికొండ గోవిందచారి సరస్వతి దంపతులు. పలు పలు విధాలుగా దంపతులు అమ్మవారి దాతలుగా ఉన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నందిగామ వీరేంద్ర చారి అనుమోల అచ్యుత్ కృష్ణ ఈశ్వరోజుల వంశీ ముదురుకోళ్ల గణేష్ రామడుగుల కిరణ్. కొమరం లక్కి.కొమరం వెంకటేష్. రాము గ్రామ పెద్దలు. వ్యాపారస్తులు అమ్మవారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎస్ఐ మేడా ప్రసాద్



**బూర్గంపహాడ్, సెప్టెంబర్22 (ప్రజా జ్యోతి ):** దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని బూర్గంపహాడ్ ఎస్సై మేడ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు,విహార యాత్రలకు తరలి వెళ్లడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఆన్లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను ప్రత్యక్షంగా చూసుకోవచ్చన్నారు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మండలంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని సూచించారు.అవసరమైతే 100కు కాల్ చేయాలని కోరారు. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని తెలిపారు.

## దుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రారంభం.

**గుండాల. ప్రజా జ్యోతి 22.** దుర్గాదేవి శవన్నవరాత్రులు సందర్భంగా గుండాల మండల కేంద్రంలో దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు ప్రారంభించారు సోమవారం మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ వద్ద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టాపించి ఘనంగా పూజలు నిర్వహించారు దుర్గాదేవి భారీ విగ్రహాన్ని వైభవంగా గుడిని ఏర్పాటు చేసి పూజలను ప్రారంభించారు బతుకమ్మ నవరాత్రుల సందర్భంగా వచ్చే దుర్గామాత శవన్నవరాత్రులను గుండాల మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం భారీ డెకరేషన్ ఏర్పాటు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మాచర్ల రంజిత్ యాసారపు యాకయ్య తవుడోజు సురేష్ బొబ్బిలి నగేష్ మానాల శ్రావణ్ కుమార్ పవన్ శశి మాచర్ల వంశీ గడ్డం సాయి పిల్లి కృష్ణ బత్తిని రమేష్ విద్యాసాగర్ పండు ఉపేందర్ సంతు తదితరులు పాల్గొన్నారు



## భక్తిశ్రద్ధలతో విజయదశమి జరుపుకోవాలి



**ఇల్లందు, సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి:** భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో విజయదశమి జరుపుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులతో పోలీస్ స్టేషన్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ 9 రోజుల పాటు నిర్వహించే పూజా కార్యక్రమాలు సందర్భంగా పలు సూచనలు, సలహాలు పాటించాలన్నారు. భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఎలాంటి వర్గ విభేదాలు మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు లేకుండా మతసామరస్యాన్ని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. మండపం వద్దకు వచ్చి ప్రతి భక్తుడు మహిళలు పిల్లల పట్ల సోదర భావంతో మెలగాలన్నారు. పోలీస్ శాఖ నిర్ణయించిన సమయం మేరకు రాత్రి 9 గంటలలోపే జమ్మి గ్రౌండ్ వద్దకు ఊరేగింపు విగ్రహాలను చేర్చాలని కోరారు. డిజె సౌండ్ బాక్స్ ను నిషేధించడం జరిగిందని, సాధారణ సౌండ్ బాక్స్ లతో ఊరేగింపుగా ఎవరికి ఇబ్బందులు కలవకుండా జెకె కాలనీలో నిర్వహించే దసరా ఉత్సవాల వద్దకు వారి ఉత్సవ విగ్రహాలను చేర్చుకొని ప్రశాంతంగా ఇంటికి తిరిగి వెళ్లాలని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు సైతం అనుకూలంగా లేవని దీని దృశ్య ప్రజలు నిర్వహకులు, భక్తులు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే వారి పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి మండపం వద్ద పోలీస్ గస్తీ ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ ఘర్షణ సంఘటన చోటు చేసుకున్న పూర్తి బాధ్యులు మండపం నిర్వాహకులేనన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు ఎస్హెచ్ఓ తాటిపాముల తాటిపాముల సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకిచ్చిన హామీలను అమలు చేయాలి

- ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లు ను మంజూరు చేయాలి
- ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ డిమాండ్




**టేకులపల్లి, సెప్టెంబర్22, ప్రజాజ్యోతి:** ఆటో కార్మికులకు ప్రజపాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఏరియా కార్యదర్శి డి.ప్రసాద్ అన్నారు. టేకులపల్లి మండలంలోని పెద్దమ్మ తల్లి గుడి ప్రాంగణంలో ఆటో కార్మికుల సమావేశం షఫీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించి, కార్యక్రమానికి ఐఎఫ్టియు కార్యదర్శి డి ప్రసాద్,ఆటో యూనియన్ మండల నాయకులు సురేష్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన ప్రజాపాలన ప్రభుత్వం ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కనిపించకుండా ఆటో కార్మికులు కుటుంబ పోషణ కష్టతరమై అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో పట్టణం,పల్లె అనే తేడా లేకుండా ఆటో కార్మికులు ప్రయాణికులు లేక ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. ఆటో ఈఎంఐ కట్టలేని దుస్థితి అని వారు ఆరోపించారు. కావున ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆటో కార్మికులకు 20 నెలలుగా నష్ట పోయినందున వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు తెలియజేశారు .ఈకార్యక్రమంలో సుధీర్, బాలాజీ,కన్నయ్య, హరిలాల్, చందు,రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఎదురుగడ్డలో పోలీసుల కార్డేన్ సెర్చ్

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- డిఎస్పి రెహమాన్







**కొత్తగూడెం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో లక్ష్మీ దేవిపల్లి మండలం ఎదురుగడ్డ పంచాయతీలో సోమవారం ఉదయం పోలీసులు కార్డేన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సరైన పత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలు, 2000 రూపాయల గుట్కా ప్యాకెట్లు, మూడు బెల్ట్ షాపుల నుంచి 20000 రూపాయల విలువచేసే మద్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 5గురు పై కేసు నమోదు చేశారు.ఈ తనిఖీలలో అక్రమంగా నిల్వ ఉంచిన 128 గ్యాస్ సిలిండర్లను స్వాదీనం చేసుకుని కనక రాజు అను వ్యక్తిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశం డిఎస్పి మాట్లాడుతూ.. కొత్తవారికి ఆశ్రయం కల్పించవద్దని, కొత్తగా ఇల్లు అద్దెకు ఇచ్చే అప్పుడు వారి పూర్తి వివరాలు తెలుసుకొని అద్దెకు ఇవ్వాలని అన్నారు. వాహనం కొన్న వెంటనే కొన్నవారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. నెంబర్ లేని వాహనాలు కొనుగోలు చేయవద్దన్నారు. ఎవరు కూడా చెడు వ్యసనాల బారిన పడొద్దు అనితెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని. ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివ ప్రసాద్, ప్రతాప్, ఎస్సెలు రమణారెడ్డి, విజయలక్ష్మి, మనీషా, చంద్రశేఖర్, రవి, రమాదేవి, విజయకుమారి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం కోసం దివ్యాంగ విలేఖరి ఎదురుచూపు

- దీనావస్థలో కుటుంబం.
- అనారోగ్య సమస్యలతో జీవన ప్రయాణం.
- ప్రస్తుతం మంచానికే పరిమితమైన విలేఖరి



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ప్రముఖ పత్రికలో పనిచేస్తున్న ఓ జర్నలిస్ట్ అనారోగ్య సమస్యలతో ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్న ఆయనకు మరో గట్టి దెబ్బ తగిలింది. సమాజ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వానికి,ప్రజలకు వారధిలా మంచి చెడులను ప్రజలకు తెలియజేస్తూ తన కథనాలతో గుర్తింపు పొందిన ఆ విలేఖరి ఇప్పుడు దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన మందపాటి వెంకటరెడ్డి నమస్తే తెలంగాణ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్నారు. కాగా గత శనివారం రాత్రి 8:30 సమయంలో ద్విచక్ర వాహనంపై ఇరవెండి వెళ్లి తిరిగి వస్తుండగా మోతే కోయగూడెం సమీపంలో పెద్ద గుంతలో వాహనం అదుపు తప్పి క్రింద పడింది. ఈ సంఘటనలో తన కుడికాలు (పోలియో కాలు) మోకాలు పైన తొడ భాగం వద్ద ఎముక విరిగింది. గత వారం రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది శస్త్ర చికిత్స అనంతరం శనివారం డిశ్చార్జ్ అయ్యారు. ఇంతవరకు బాగానే ఉన్నా వెంకటరెడ్డి కుటుంబ స్థితిగతులు అంతంత మాత్రంగానే ఉన్నాయి.కాగా 2019 – 2020 మధ్య కాలంలో ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి కిడ్నీ సంబంధిత వ్యాధితో హైదరాబాదు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ఆ సమయంలో లక్షల రూపాయలు ఖర్చు అయినప్పటికీ భద్రాద్రి జిల్లాలోని మీడియా మిత్రులు తమకు తోచిన ఆర్థిక సాయం అందించి ప్రాణాలను కాపాడారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో యూనియన్ నాయకుల కృషితో ప్రెస్ అకాడమీ నుంచి కొంత ఆర్థిక సాయం అందింది. ఆ తరువాత ఇంటి వద్ద విశ్రాంతి తీసుకున్న సమయంలో కుటుంబ పరిస్థితులు భారంగా మారినప్పటికీ తనపై ఉన్న అభిమానంతో కొంత మంది సహకారంతో జీవనం కొనసాగించారు. మూడు, నాలుగు సంవత్సరాల పాటు సాఫీగా జీవితం సాగుతున్న సమయంలో మరో ఎదురు దెబ్బ తగిలింది. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. షుగర్ లెవల్స్ 500 దాటడంతో పాటు ఒకానొక సమయంలో కోమాలోకి వెళ్లే పరిస్థితిని సైతం ఆయన ఎదుర్కొన్నారు. అలాగే గుండె సంబంధిత వ్యాధి కూడా వచ్చింది. వాటి చికిత్స కోసం 5 లక్షల రూపాయలు ఖర్చు చేయవలసి వచ్చింది. అయితే అనారోగ్య పరిస్థితి నుంచి బయటపడేందుకు అక్కడ...ఇక్కడ తీసుకున్న అప్పులు వడ్డీల భారమై బతుకు భారంగా మారింది. మునిగిపోయే నావల బ్రతుకు ఏడుస్తున్న వెంకట్ రెడ్డికి మూలిగే నక్క పై తాటికాయపడిన చందాన ఆయనకు రోడ్డు ప్రమాద రూపంలో ఆయనకు మరో ప్రమాదం ఎదురైంది.

### మంచానికి పరిమితం :-

జర్నలిస్టు వృత్తిలో తనదైన శైలిలో వార్తా కథనాలు రాస్తూ ప్రజల మందనలు పొందుతున్న వెంకటరెడ్డి రోడ్డు ప్రమాదం కారణంగా మంచానికి పరిమితమయ్యారు. అసలే దివ్యాంగుడు కావడంతో ఏ పని చేసుకోలేని తాను జర్నలిజమే దైవంగా వృత్తిగా భావించి ముందుకు సాగుతున్న తరుణంలో రోడ్డు ప్రమాదం రూపంలో కుటుంబం దీనస్థితికి చేరింది. ఆయన పని చేస్తే గాని కుటుంబం గడవని సమయంలో కుటుంబ పెద్ద అర్థాంతరంగా మంచానికి పరిమితం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంస్థ యాజమాన్యం, సంస్థలో పనిచేసే తోటి మిత్రులు తమ శక్తి మేరకు ఆర్థిక సాయం అందించినా వైద్య ఖర్చులకే సరిపోయే పరిస్థితి. తన భవిష్యత్తును చూసుకొని కుమిలిపోవడం తప్ప చేసేది ఏమీ లేదని ఆ జర్నలిస్టు పడుతున్న ఆవేదన వర్ణనాతీతం.

### దాతలూ పేద విలేకరిని ఆదుకోండి :

రోడ్డు ప్రమాదం జరిగి అనారోగ్యంతో మంచానికే పరిమితమైన దివ్యాంగుడైన విలేకరిని దాతలు ఆదుకోవాలని కోరుతున్నాడు. పవిత్రమైన జర్నలిజం వృత్తిలో ఉన్న తనను కాపాడాలనుకుంటే అది దాతల వల్లె అవుతుంది. జిల్లాలో జర్నలిస్ట్ సంఘాలు, పాత్రికేయులతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఆదుకోవాలని వెంకటరెడ్డి కుటుంబం వేడుకుంటుంది. సహాయం చేయాలనుకునే దాతలు 8522822587 నెంబర్ కు ఫోన్ పే చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

## సొంత ఖర్చుతో 50 చీరలు పంపిణీ

- బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాసచారి

**ఆళ్ళపల్లి. సెప్టెంబర్22.ప్రజా జ్యోతి:** మండల బిజెపి అధ్యక్షుడు సొంత ఖర్చుతో బతుకమ్మ మహిళలకు 50 చీరలు పంపిణీ చేశారు ఆళ్ళపల్లి మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ లో శ్రీ రామాలయ ప్రాంగణ బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాటైన బతుకమ్మఆటకు విచ్చేసిన మహిళామణులకు బిజెపి అధ్యక్షులు శ్రీనివాస చారి.రాధిక దంపతులు చీరలు అందించడం జరిగింది తెలిపారు



# స్వరాజ్య సంస్థ వారి కుట్టు యంత్రాల పంపిణి

- డైరెక్టర్ దీకొండ దుష్యంత్ కుమార్



**ఆళ్ళపల్లి. సెప్టెంబర్22. ప్రజాజ్యోతి** ఆళ్ళపల్లి మండలం ముత్తాపురం గ్రామంలో గ్రామ స్వరాజ్య సమస్థ ఆధ్వర్యంలో కుట్టు యంత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెండకట్ల పాపారావు (మాజీ ఎంపీపీ), వూకే యెర్రయ్య (కాంగ్రెస్ నాయకుడు), పుసం రాంబాబు (గ్రామ సర్పంచ్) హాజరయ్యారు. గ్రామ స్వరాజ్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దీకొండ దుశ్యంత్ కుమార్ మాట్లాడుతూ మా సంస్థ ప్రధాన లక్ష్యం గ్రామీణ మహిళల ఆర్థిక సాధి కారత. అందులో భాగంగా మహిళ లకు సబ్సిడీ రేటుతో కుట్టు యంత్రా లను అందించడం జరుగుతోంది. అదేవిధంగా 30 రోజులపాటు ఉచిత , శిక్షణ అనంతరం సర్టిఫికేట్, మార్కెట్ లింకేజీ, చివరకు 100% ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రణాళిక రూపొందించాం. ఈ గ్రామంలోనే శిక్షణ కేంద్రాన్ని తుది నిర్ణయం తీసుకున్నాం. రాబోయే కొన్ని రోజుల్లోనే శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి. ప్రతి మహిళ ఆర్థికంగా బలపడటం ద్వారా కుటుంబం బలపడుతుంది, అదే సమాజ అభివృద్ధికి మార్గం అవు తుంది" అని తెలిపారు.గ్రామ స్వరాజ్య సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పప్పుల సుధాకర్ ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయినా, ఆయన విశన్, మార్గదర్శకత్వం, మా ప్రాజెక్ట్ వెనుక ఉన్న అచంచలమైన మద్దతే ఈ విజయానికి ప్రధాన బలం అని ప్రాజెక్ట్ డైరెక్టర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో గ్రామ స్వరాజ్య సంస్థ సిబ్బంది, ఫీల్డ్ కోఆర్డినేటర్లు బట్టూ బాబురావు, రెగల్ల రవి, తోలం లక్ష్మీనారాయణ, పెనక శివ, పెండకట్ల హరికృష్ణ కీలకపాత్ర పోషించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు. కుట్టు యంత్రాలు అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని పిఓ కు వినతి పత్రం

- వసతి గృహాన్ని అపరిశుభ్రంగా ఉంచిన వార్డెన్ పై చర్యలు ఎప్పుడు.?
- గిరిజనశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎల్ఎఫ్ఎల్
- హెచ్ఎంను వార్డెన్ గా ఎలా నియమిస్తారు?
- పిడీఎస్యు బృందం డిమాండ్



**టేకులపల్లి, సెప్టెంబర్22, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం కోయగూడెం ఆశ్రమ పాఠశాల వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పిడియస్యూ బృందం సోమవారం గిరిజన శాఖ నిర్వహించిన ప్రజాదర్బార్ లో ప్రాజెక్ట్ ఆఫీసర్ పిఓ రాహుల్ కు పిడిఎస్యు బృందం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. కోయగూడెం ఆశ్రమ పాఠశాలకు పిడియస్యూ విద్యార్థి సంఘం నిర్వహించిన పోరుబాటయాత్ర వసతి గృహాన్ని సందర్శించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు.పిడిఎస్యు యాత్ర పరిశీలనలో అనేక సమస్యలు వెలుగులోకి తీసుకొచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అధికారులు తూతు మంత్రంగా నోటీసులు ఇస్తామనే పేరుతో చేతులు దులుపుకున్నారే తప్ప ఎలాంటి పరిష్కారం చూపలేదు వారు అన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకుండా ఉండడం, మరుగుదొడ్లలో బల్లులు పడి చనిపోయి ఉన్నా శుభ్రం చేయకపోవడం, విద్యార్థులు స్నానం చేసే వద్ద దుర్వాసన రావడం,వంటలు చేసేందుకు కట్టెలు వాడకం చేసి గ్యాస్ బిల్లులు తీసుకోవడం లాంటివి అనేకం అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గిరిజన శాఖ అసమర్థ పని విధానానికి నిదర్శనమని పిడి యస్యూ నాయకులు అన్నారు. అదేవిధంగా గిరిజన శాఖ నిబంధనల ప్రకారం ఎస్జీటీ,క్రాఫ్ట్,పిఈటి లకు మాత్రమే వార్డెన్ల బాధ్యతలు ఇవ్వాలి.ఎక్కడ కూడా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లకు వార్డెన్ బాధ్యతలు ఇవ్వలేదు.కాని కేవలం కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో గిరిజన శాఖ నిబంధనలను తుంగలో తొక్కి కావాలనే వార్డెన్ గా నియామకం చేసి కంటిన్యూగా ఈఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కు మాత్రమే ఎందుకు వార్డెన్ బాధ్యతలు ఇస్తున్నారని అందులో అంతర్యం ఏమిటని పిడియస్యూ నాయకులు ప్రశ్నించారు. ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం బాధ్యతల్లో ఉన్న ఈ ఉపాధ్యాయుడికి వార్డెన్ బాధ్యతలు ఇవ్వడం మూలంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా గిరిజన శాఖ తీసుకువచ్చిన ఉద్దీపన నిర్వహణలో భాగంగా తెలుగు పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించకుండా కాలయాపన చేస్తున్నాడని దీనితో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు తెలిపారు.గిరిజన శాఖ నిబంధనల ఉల్లంఘనలపై ఏటిడీవో, డిడి అధికారులు స్పందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగెల శివ, బానోత్ నరేందర్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన దుర్గమ్మ

- బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు దర్శనం



**టేకులపల్లి, సెప్టెంబర్23, ప్రజాజ్యోతి:** దుర్గా నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. టేకులపల్లి కేంద్ర మండలంలోని గోలియా తండా సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడిలో, తెలగనూరు గ్రామంలో, బ్రహ్మంగారి వీధి, బస్టాండ్ సెంటర్, రామాలయం గుడి, బోడు, కోయగూడెం గ్రామాలలోదుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాల తొలిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు సాయి చక్రి, అజయ్ సాయి చక్రి, పవన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు అమ్మవారికి దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు చేయనున్నారు.కోయగూడెం గ్రామంలోని కనకదుర్గ అమ్మవారిని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని, డప్పు చప్పులతో ఊరేగింపుగా తీసుకొచ్చి మండపంలో కొలువు తీర్చారు.అమ్మవారి పూజలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కోరం లక్ష్మి,కోరం ఉమా సురేందర్,ఇది గణేష్‌లు పూజా కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోలియా తండా గ్రామపంచాయతీ సంతు సేవలల్ గుడిలో కనకదుర్గమ్మ వారి ప్రత్యేక పూజల పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు,బోడ బాలు నాయక్, బోడ పుణ్య నాయక్, సంత్ సేవాలల్ ట్రస్ట్ చైర్మన్ ఇస్లావత్ సాయి కృష్ణ , వ్యవస్థాపకులు ఇస్లావత్ నామానాయక్,నోముల భానుచందర్ తదితరులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .

## వచ్చిపోయే వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు

**గుండాల. ప్రజాజ్యోతి 22.** వచ్చిపోయే వాహనాలను గుండాల సీఐ రవీందర్ ఎస్సై సైదా రహూప్. తమ సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు సోమవారం మండల కేంద్రానికి సమీపంలో గల నరసాపురం రోడ్డుపై వాహనాలను ఆపి పరిశీలిస్తూ వివరాలు అడుగు తెలుసుకుంటున్నారు గ్రామాలలోకి కొత్తవారు ఎవరు వచ్చిన అనుమానాస్పదంగా ఉన్న తమకు తెలుపాలన్నారు వాహనాలను ఆపి వారితో మాట్లాడి పంపిస్తున్నారు మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు భాగంగా వాహనాలను ఆపి తనిఖీ చేస్తున్నట్లు సీఐ రవీందర్ తెలిపారు.





## అన్నదాతకు అండగా నిలుస్తున్న కాంపెల్లి కనకేష్ పటేల్

- కనకేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి భోజన సౌకర్యం
- యూరియా కోసం వచ్చిన రైతులకు అన్నదానం చేసిన పసుమర్తి రాము



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:** యూరియా బస్తాల కోసం పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్దకు వచ్చే రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వసతి భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా యూరియా బస్తాల కోసం వచ్చే రైతులకు సోమవారం పాల్వంచ పట్టణంలోని శ్రీ లక్ష్మీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము రైతుల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు, అదేవిధంగా పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గల దివ్యశ్రీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని తోట సతీష్ ఉచితంగా మినరల్ వాటర్ ను రైతులకు అందించారు, ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ యూరియా కోసం వివిధ ప్రాంతాల నుండి రైతులు సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకుంటున్నారని, యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు యూరియా కోసం ఎక్కువ సమయం వేచి ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న దృశ్య సొసైటీ ఉపాధ్యక్షుడుగా ఉన్న తాను రైతులందరికీ మంచినీటి సౌకర్యంతో పాటు, భోజన వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని కనకేష్ తెలిపారు, ఆరుగాలం కష్టపడి రైతులు ధాన్యం పండించి మన కడుపు నింపుతున్నారని అలాంటి రైతన్న ఆకలితో అలమటిస్తే చూడలేక రైతులకు ఏదైనా సహాయం చేద్దాం అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టానన్నారు, అదేవిధంగా రైతుల పట్ల మక్కువ ప్రేమతో ఉన్న శ్రీ లక్ష్మీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు భోజన వసతి ఏర్పాటు చేసినందుకు ఆయనకు పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పసుమర్తి రాము, తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారుమూళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, గోవాడ గుణ గోవాడ చరిత్, కుంపటి శివ, కూరెల్లి మురళి మోహన్, యాకూబ్, పాండు, ఆదిల్, ఆలీ, చంటి, తోట సతీష్, ప్రణయ్, లక్ష్మణ్, పమ్మి సాయి, అల్లి సాయి, బాలు, రాజు, కోడి జస్వంత్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాల దాచి కార్మికులకు బోనసు గోలమాల్ చేశారు



**కొత్తగూడెం,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికులు కష్టపడి సంపాదించిన వాస్తవ లాభాల ను ప్రకటించకుండా గోల్ మాల్ చేశారని 2024..25 వార్షిక సం.రానికి 69.1 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 6360 కోట్లకు లాభాలు రాగా4034 కోట్లు దాచి 2360 కోట్లుగా లాభాలు చూపించి 34 శాతం బోనసు 802.40 కోట్లు చెల్లిస్తున్నట్లుగా ప్రకటించడం మోసపూరితమని వాస్తవలాభాలపై ఇది 12శాతం బోనసు అవుతుందని ప్రభుత్వం,యాజమాన్యం నిజాలు చెప్పకుండా 6నెలల పాటు దాచి నేడు ప్రకటించిన లాభాలలో కార్మికులను మోసం చేశారని జివిల్బికేఎస్. భావిస్తుందని వెంటనే వాస్తవ లాభాలపై బోనసును పర్మినెంట్ కార్మికులకు 35 శాతం చెల్లించాలని డిమాండు చేశారు.కాంట్రాక్టు కార్మికులకు 5500 ప్రకటించడం తీరని ద్రోహమని వారు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ లో ఓబీ,మైన్స్, ట్రాన్స్పోర్ట్,ఇతర పనులు నిర్వహిస్తున్న 35 వేలమంది కాంట్రాక్టు కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని వారికి 15% బోనసు ఇవ్వాలని.ఇందుకు గుర్తింపు ప్రాతినిధ్య,సంఘాలు ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముందుకు రావాలని జివిల్బికేఎస్.. ఇఫ్టు జనరల్ సెక్రెటరీ జే.సీతారామయ్య డిమాండు చేశారు.35 శాతం బోనసు ఇప్పిస్తామని చెప్పిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఈ మోసంపై నోరు విప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డెక్కిన ఆటో కార్మికులు

- జీవనోపాధి రక్షణ కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన



**దమ్మపేట, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆటో యూనియన్లకు చెందిన వందలాది మంది డ్రైవర్లు నమిలిపేట నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చి నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ భగవాన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సీపీఐ జిల్లా నాయకులు సుంకిపాక ధర్మ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం (మహాలక్ష్మి) ఆటో కార్మికుల జీవితాలకు గొడ్డలిపెట్టుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కారణంగా ఆటో డ్రైవర్ల ఉపాధి తీవ్రంగా దెబ్బతిందని, వందలాది కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని వాపోయారు.ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వెల్లడించారు. బాధిత కుటుంబాలను పరామర్శించకపోవడమే కాకుండా, ఆర్థికంగా నిలదొక్కుకున్న ఆర్టీసీకి అదనంగా 200 కోట్లు వచ్చాయని ప్రభుత్వం పండుగ చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఆటో డ్రైవర్స్ మాట్లాడుతూ, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ను ప్రభుత్వం చెల్లించాలని, యాక్సిడెంట్ బీమాను రూ.10 లక్షలకు పెంచాలని,ఒక్కో ఆటో డ్రైవర్ కుటుంబానికి నెలకు రూ.12 వేల ఆర్థిక సాయం పథకం అమలు చేయాలని,అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు బత్తుల సాయి, వెలిశెట్టి ఉమాకాంత్, దొంగ లక్ష్మీనారాయణ, నల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆటో యూనియన్ నాయకులు సంకు రమేష్, ఎస్.కె. మౌలాలి, ఈసర్ల శివ, హరి ప్రసాద్, ఎస్.కె. షఫీ, గాజుబోయిన శ్రీను, ఎస్.కె. జాకీర్, రాయల పుల్లారావు, పాంగ్ర వెంకటేష్, రామకృష్ణ, ఆళ్ల నాగు, రాంబాబు, వెంకటేష్ రావు తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మావోయిస్టులు ఉనికి కోసం అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయడమే లక్ష్యం

- గ్రామాల్లో నూతన వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి
- సీఐ వెంకటేశ్వర్లు



**పినపాక, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి):** మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఉమ్మడి పినపాక మండల వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని సీఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు. సోమవారం మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు మొదలుకావడంతో ఈ.బయ్యారం, కరకగూడెం పోలీస్ స్టేషన్ ల పరిధిలో తనిఖీలు చేపట్టామన్నారు. ప్రధానంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానిత వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు.ఇతర ప్రాంతాల నుంచి మండలంలో ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారన్నారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నామని జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు.

## దసరా వేడుకల్లో ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, లింగాలపల్లి గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో సోమవారం ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు తన సతీమణి సమేతంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే జారేను గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు ఘనంగా స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, రాష్ట్ర ప్రజలకు శాంతి, సౌభాగ్యం, సుసంపన్నతలు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, దసరా పండుగ అంటే చెడుపై మేలుకు గెలుపు. ప్రతి ఒక్కరి జీవితంలో ధైర్యం, ఆశ, విశ్వాసం నిండాలని ఈ పండుగ మనకు నేర్పుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం ప్రశంసనీయం. లింగాలపల్లి ప్రజలు ఒక కుటుంబంలా కలసి ఈ వేడుకలను నిర్వహించడం నాకు ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాల ప్రయోజనం ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమం తన ప్రధాన లక్ష్యమని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆ లేఖ మాది కాదు

- మావోయిస్టు పార్టీ లచ్చన్న పేరున లేఖ విడుదల


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ
పత్రికా ప్రకటన
తేది . 22-సెప్టెంబర్-2025

**చర్ల, సెప్టెంబర్ 22:(ప్రజాజ్యోతి ):** ఈనెల 19 న చర్ల , దుమ్ముగూడెం, భద్రాచలం కు సంబంధించిన కొందరు వ్యాపారస్తులపై మావోయిస్టులు విడుదల చేసిన లేఖపై సర్వత్రా చర్చికి దారి తీసింది ఆ లేఖలో ముఖ్యంగా చర్ల ,దుమ్ముగూడెం లోని పలువురు రాజకీయ నా యకులను , వ్యాపారస్తులను హెచ్చరిస్తూ లేఖ రావటంతో చర్ల మండల వాసులు అందరిలోనూ చర్చ మొదలైంది.ఈ సందర్భంలో సోమవారంభారత కమ్యూనిస్టు పార్టీ –మావోయిస్టుభద్రాద్రి కొత్తగూడెం–అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ లచ్చన్న పేరున పత్రికా ప్రకటనతో లేఖ విడుదల చేసారు . ఈ లేఖలో వారం రోజుల క్రితం భద్రాద్రి – కొత్తగూడెం కమిటీ పేరుతో ఇచ్చిన పత్రికా ప్రకటన బూటకం అని ఆ ప్రకటనకు మాకు ఎలాంటి సంబంధం లేదు అని అన్నారు .భద్రాద్రి కొత్తగూడెం –అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ పేరుతో ఒక ప్రకటన వచ్చింది అని అది భూస్వామ్య పెత్తందారుల్లారా ఖబడ్దార్ అని హెడ్ లైన్ పెట్టి అందులో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని రాజకీయ నాయకుల పేర్లు అందులో ప్రధానంగా చర్ల మండలానికి చెందిన వారి పేర్లు రాసారు అని ఇంకా ఒక విలేఖరి పేరు కూడా పెట్టి ఒక ప్రకటన విడుదల చేశారు అని ఈ లేఖ క్రింద విప్లవ పేరుతో సంతకం చేశారు అని అన్నారు .ఈ ప్రకటనలో ప్రకటించిన వాళ్లలో కొంతమంది రాజకీయ నాయకులు, మరికొంతమంది ఇతరులు ఉన్నారు అని రాజకీయ నాయకుల్లో కొంత మంది ప్రజలపై, పెత్తనం, అన్యాయం, అవినీతి, అక్రమాలు చేసి ఉన్నవారు ఉన్నారు అని కొంత మంది పని గట్టుకుని ప్రజలకు ఏది నిజమో ఏది అబద్ధమో అనే ఒక గందరగోళం రావడానికి మా పేరుతో ఈ ప్రకటన ఇచ్చారు అని కాని ఆ ప్రకటకు మాకు ఎ లాంటి సంబంధం లేదు అని విప్లవానికి విధానాలతో కార్యదర్శి లచ్చన్న పేరుతొ లే ఖ విడుదల చేసారు . ఈ పత్రికా ప్రకటనతో చర్ల మండలంలో కొన్ని రోజులుగా నెలకొన్న అనుమానాలకు తెరపడింది అని మండలవాసులు చర్చించుకుంటున్నారు.

## పలు మొక్కజొన్న చేన్లు పరిశీలన వ్యవసాయ అధికారి అనిల్ కుమార్



**ఆళ్ళపల్లి. సెప్టెంబర్22. ప్రజాజ్యోతి :** ఆళ్ళపల్లి మండల రామానుజగూడెం, తునికిబండ్ల, కర్ణేగూడెం, మర్కోడు పలు గ్రామాలలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల. బలమైన ఈదురు గాలుల కారణంగా మొక్కజొన్న పంటలు నేలకు ఒరిగిపోయాయని రైతులు చేసిన ఫిర్యాదుల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించారు.మొక్కజొన్న పంటలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్నారు.అధికారులు పంట నష్టాల వివరాలు నమోదు చేసి పైస్థాయి అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. వర్షం కారణంగా నేల తడిసిపోవడం, మొక్కలు కూలిపోవడం వలన దిగుబడి తగ్గే అవకాశం ఉందని వారు వివరించారు. రైతులు తక్షణం అనుసరించవలసిన పంట సంరక్షణ చర్యలపై సూచనలు అందించారు.రాబోయే రెండు రోజుల్లో వర్ష సూచన ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇంకా పరిశీలించాల్సిన మొక్కజొన్న చేలు ఉంటే సంబంధిత రైతులు సమాచారం ఇస్తే, వాటిని కూడా పరిశీలిస్తామని తెలిపారు.అలాగే వర్షాల ప్రభావంతో నేలవాలిన మొక్కజొన్న పంటను పైకి ఎత్తి కట్టుకోవాలి, ఎండిన కంకులకు చదలు పట్టకుండా విరిచి ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం వ్యవసాయ మండల అధికారి కే అనిల్ కుమార్. విజయ వంశీ. బోడ విజయ్. రైతులు పాల్గొన్నారు

## అద్దే వాహనాల డ్రైవర్ల సమ్మె నిలిచిపోయిన వాహనాలు పీఓ ఆఫీస్ ముందు ధర్నా

- లాభాల వాటలు 500 రూపాయలు పెంచడం సిగ్గుచేటు
- టియుసిఐ పాయం వెంకన్న రాష్ట్ర కార్యదర్శి

**టేకులపల్లి, సెప్టెంబర్22, ప్రజాజ్యోతి:** సింగరేణి లాభాలు వాటలు కాంట్రాక్ట్ కార్మికులకు, అద్దె వాహన డ్రైవర్లకు 500 రూపాయలు పెంచడం సిగ్గుచేటు టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న అన్నారు.టేకులపల్లి మండలం కేఓసిలో సోమవారం సింగరేణి కన్వేయన్స్ డ్రైవర్ల పిఎఫ్ లెక్కలు చెప్పాలని, సింగరేణి లాభాల వాటలో 500 రూపాయలు పెంచడంపై అవమానంగా భావిస్తూ విధులను బహిష్కరించి పిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మోటార్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి, పాయం వెంకన్న పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు డ్రైవర్ల సీఎం పిఎఫ్ వారి అకౌంట్లో జమ చేయలేదని, డ్రైవర్లకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు ఆరోపించారు. డ్రైవర్ల ప్రతినెల జీతం నుండి కట్ చేసిన డబ్బులు సీఎం పిఎఫ్ అకౌంట్ లో జమ చేసే విధంగా చూడాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ వారు చేశారు.ఇంత ఆధునిక టెక్నాలజీ ఉన్న సమాజంలో 3 సంవత్సరాల నుండి డ్రైవర్ల జీతం నుండి కట్ చేసిన డబ్బులు వారి అకౌంట్లో చూపించకపోవడం సింగరేణి అధికారుల నిర్లక్ష్యపు పనితీరుకు నిదర్శనమని వారన్నారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఇల్లందులో జీఎం కార్యాలయంలో జరిగిన చర్చలు, ఫైనాన్స్ అధికారి మధుబాబు, టోటల్ ఇల్లందు కేఓసి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్, గుండు గుత్తగా జమ చేసిన, వివి స్లిప్స్ చూపించారని వారు అన్నారు. డిసెంబర్ 31తారీకు లోపు వారి సీఎం పిఎఫ్ అకౌంట్ లో జమ చేస్తామని వారి హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమింప చేశామని వారు తెలిపారు.కాలయాపన జరిగితే అన్ని సంఘాలను కలుపుకొని సింగరేణిలో ఒక్క కన్వీనియన్స్ వేకిల్ తిరగకుండా నిరవధిక సమ్మెకు పూనుకుంటామని ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యాన్ని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కన్వీనియన్స్ యూనియన్ కోశాధికారి వెంకన్న రమేష్, ధ్రువకుమార్,సాయి, జి,రామునాగేశ్వరావు,బిక్షం, నారాయణ,కృష్ణ,వేణు,చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.



# దండకారణ్యంలో తూటాల మోత...

- నారాయణపూర్ లో ఎన్ కౌంటర్
- ఇద్దరు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు మృతి
- మృతిచెందిన మావో యిస్టులు రాజు దాదా,కోసా దాదా
- మృతిచెందిన మావో యిస్టుల ఒక్కొక్కరిపై 40 లక్షల రివార్డు
- ఆయుధాలు, పేలుడు పదార్థాలు, సాహిత్యం స్వాధీనం


RAJU @ Katta Ramachandra Reddy Central Committee Member (CCM) CPI (Maoist)


KOSA @ Kadari Satyanarayan Reddy Central Committee Member (CCM) CPI (Maoist)


KOSA @ Kadari Satyanarayan Reddy Central Committee Member (CCM) CPI (Maoist)


RAJU @ Katta Ramachandra Reddy Central Committee Member (CCM) CPI (Maoist)

**చర్ల, సెప్టెంబర్ 22:(ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ నారాయణపూర్ లో సోమవారం అబుజ్మడ్ దట్టమైన అడవులలో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు సంస్థకు తీవ్ర నష్టంవాటిల్లింది . ఈ ఎన్కౌంటర్లో ఇద్దరు సీనియర్ సిపిఐ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ సభ్యులు, వికల్ప్ అలియాస్ కట్టా రామచంద్రా రెడ్డి అలియాస్ రాజు దాదా, కద్రి సత్య నారాయణరెడ్డి అలియాస్ కోసా దాదా మరణించారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం వారి తలలపై ఒక్కొక్కరికి 40 లక్షల రివార్డ్ బహుమతిని ప్రకటించింది.ఛత్తీస్గఢ్–మహారాష్ట్ర సరిహద్దులోని అభుజ్మద్ ప్రాంతంలో సోమవారం మావోయిస్టుల కార్యకలాపాల గురించి సమాచారం అందడంతో భద్రతా దళాలు గాలింపు చర్యలు ప్రారంభించాయని పోలీసు సూపరింటెండెంట్ రాబిన్సన్ తెలిపారు. ఈ ఉదయం ప్రారంభమైన ఈ ఎదురుకాల్పులు చాలా గంటల పాటు కొనసాగింది అని రెండు వైపుల నుండి అడపాదడపా కాల్పులు జరిగాయి అని అన్నారు .ఎన్కౌంటర్ తర్వాత సంఘటనా స్థలం నుండి ఇద్దరు మావోయిస్టు కేడర్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. సోదాల్లో ఒక ఏ కె –47 రైఫిల్, ఒక ఐ యెన్ ఎస్ ఏ ఎస్ రైఫిల్, ఒక బి జి ఎల్ లాంచర్, పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు మావోయిస్టు సాహిత్యం రోజువారీ ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు .

**మృతి చెందిన మావోయిస్టు నాయకుల**

రాజు దాదా అలియాస్ వికల్ప్ 63 సంవత్సరాలు – తెలంగాణాలోని కరీంనగర్కు చెందినవారు. దీర్ఘకాలంగా కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న అతను అనేక ప్రధాన నక్సలైట్ దాడులకు సూత్రధారి. కోసా దాదా 67 సంవత్సరాలు – తెలంగాణాలోని కరీంనగర్ చెందినవారు . ఈ సీనియర్ సెంట్రల్ కమిటీ సభ్యుడు మూడు దశాబ్దాలుగా దండకారణ్య ప్రత్యేక ప్రాంతీయ కమిటీలో క్రియాశీలకంగా ఉన్నారు. అమరులైన భద్రతా సిబ్బంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయిన అనేక దాడుల కుట్రలో ఈ ఇద్దరు నాయకులు పాల్గొన్నారు అని అధికారులు తెలిపారు .ఈ సందర్భగా బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ సుందర్రాజ్ పి.మాట్లాడుతూ ఈ చర్య మావోయిస్టు సంస్థకు పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. ఉద్యమం ఇప్పుడు ముగింపు దశకు చేరుకుందని మావోయిస్టులు అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ లొంగుబాటు పునరావాస విధానాన్ని సద్వినియోగం చేసుకుని హింస మార్గాన్ని విడిచిపెట్టి జన జీవన స్రవంతిలో చేరడం వారి భవిష్యత్తుకు ఉత్తమ ఎంపిక అని అన్నారు . ఈ ఎన్కౌంటర్ భద్రతా దళాలకు పెద్ద విజయంగా మావోయిస్టు సంస్థ అగ్ర నాయకత్వానికి గణనీయమైన దెబ్బ అని అన్నారు . ఈ సంవత్సరంలో ఛత్తీస్గఢ్లో జరిగిన వివిధ ఎన్కౌంటర్లలో మొత్తం 249 మంది నక్సలైట్లు మృతి చెందారు . వీరిలో 220 మంది బస్తర్ డివిజన్లో మరణించగా, 27 మంది రాయ్పూర్ డివిజన్ పరిధిలోకి వచ్చే గరియాబంద్ జిల్లాలో మరణించారు. దుర్గ్ డివిజన్ పరిధిలోకి వచ్చే మోహ్లా–మన్పూర్–అంబాగఢ్ చౌకీ జిల్లాలో మరో ఇద్దరు నక్సలైట్లు మరణించారు

---

## ఇళ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 22(ప్రజాజ్యోతి ):** కొమరం భీం కాలనీవాసులకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం ఆగదని,ఇది ఆరంభం మాత్రమేనని జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న గుడిసె వాసుల గోస కనబడడం లేదా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రశ్నించారు. చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వెంకటేశ్వర కాలనీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం పదిహేను కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులర్పించి పాదయాత్రను ప్రారంభించారు.మహిళలు బతుకమ్మలను ఎత్తుకొని గుడిసెల బతుకమ్మకు ఇల్లు ఇవ్వాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం దగ్గర సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో పోతినేని మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా నాలుగు వందల యాభై మంది పేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని కనీస మౌలిక సదుపాయాలు లేకుండా నివాసం ఉంటే ఏ ఒక్క ప్రజాప్రతినిధి కూడా పట్టనట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కొమరం భీం కాలనీవాసులు ఈ జిల్లా ప్రజలు కారా? వారికి ఇందిరమ్మ పథకం వర్తించదా? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తామని ఆరేళ్లు కాలయాపన చేసి చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న వీరి బాధలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మించే వరకు కనీసం తాగడానికి మంచినీళ్లు కరెంటు సౌకర్యం కల్పించమని అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులను కలిసిన కనికరం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.నీటి కోసం సెలెమెలు తవ్వుకొని అవే నీళ్లు తాగుతున్న ప్రభుత్వానికి కనీస మానవత్వం లేకుండాపోయిందని విమర్శించారు.చీకటిలో జీవితాలు గడుపుతూ ఎండ వాన చలిలో గత్యంతరం లేక అక్కడే నివాసం ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాములు తేళ్లు పురుగుల మధ్య తమ జీవనాన్ని కొనసాగిస్తున్న అధికారులకు మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదని పేద ప్రజల ఓట్లపై ఉన్న ప్రేమ వారి జీవితాలపై పాలకులకు లేదని విమర్శించారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు రయ్ రయ్ మంటూ సుడిగాలీ పర్యటనలు ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు చేసిన మేలు ఏంటని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే గారు పేదల తరఫున పనిచేసే పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచారని ఎమ్మెల్యే చొరవ చూపించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే విధంగా సహకరించాలని కోరారు. ఈ పాదయాత్ర ద్వారా అయినా జిల్లా మంత్రులకు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆ తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

**గుడిసె వాసులకు అండగా ఎర్రజెండా ఉంటుంది**

సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లుకొమరం భీం కాలనీ లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఎర్రజెండా అండగా ఉంటుందని వారికి ఇళ్ల స్థలాలు దక్కేవరకు ఎంతటి పోరాటకైనా పోరాటానికైనా వెనకాడబోమని ఇళ్ల స్థలాలు సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలియజేశారు.

**గుడిసె వాసులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మంత్రులకు ఈ జిల్లాలో పర్యటించే అర్హత లేదు** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్కొమరం భీం కాలనీ లో నివాసముంటున్న పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేంతవరకు ఈ జిల్లాలో ఉన్న మంత్రులకు జిల్లాలో పర్యటించే నైతిక అర్హత లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ లు అన్నారు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసి పక్కా ఇల్లు నిర్మించకపోతే కలెక్టర్ కార్యాలయం దగ్గరే వంటావార్పు కార్యక్రమం పెట్టి అక్కడే నివాసం ఉంటామని దీనికి ఈ జిల్లా మంత్రులే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. గుడిసెలు దక్కేవరకు సిపిఎం పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని వారి తరఫున పోరాటాలు నిర్వహిస్తూ వారికి ఇల్లు దక్కేలాగా కృషి చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని అందుకు భవిష్యత్తులో జరిగే పోరాటాలలో ప్ర జలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం ఓ ఎస్ డి వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. ప్రజల వ్యక్తిగత దరఖాస్తులు కలెక్టర్ ఆఫీసులో అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్కొండబోయిన వెంకటేశ్వర్లు పద్మ నాయకులు తులసిరామ్ ఈశం నరసింహారావు అభిమన్యు నంది పాటి రమేష్ కె హెచ్ ప్రసాద్ ఎం ఎస్ ప్రకాష్ శ్రీరాములు సత్య నిరంజన్ జలాల్ ము త్తేష్ప్రశాంత్ బాల కృష్ణ రాములు రఘు సంధ్య జ్యోతి అరుణ నాగమణి వెంకటేష్ రుహీనా పాల్గొన్నారు.



## ఆదర్శ రైతు పోటు రంగారావుకు ఘన సన్మానం





**బూర్గంపాడు,సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి ):** ఇటీవల 'యూత్ ఫర్ యాంటీ కరెప్షన్ 'సంస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమ రైతు విభాగంలో ఎన్నుకొని సన్మానించిన పోటు రంగారావును ఐటీసీ టీఎన్టీయూసీ మిత్రపక్షాలు, రైతు సోదరులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని పోటు రంగారావును సన్మానించడం జరిగింది. భద్రాచలం నందు గల కాకతీయ ఫంక్షన్ హాల్ నందు ఐటిసి టిఎన్టియుసి అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కమ్మ సంఘం కమిటీ సభ్యులు హోమ్ నీడ్స్ రామారావు, వీరయ్య ,చల్లగుల్ల నాగేశ్వరరావు పాల్గొని రంగారావుని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు రంగారావు అటు కార్మిక నాయకుడిగా రాష్ట్ర ప్రభుత్వం చే శ్రమశక్తి అవార్డుని పొందడంతో పాటు వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో తన వయసును పట్టించుకోకుండా వందల ఎకరాలలో జామాయిల్ ను సాగు చేస్తున్నారు అని కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు , ఐ టి సి పరిశ్రమ డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు, టిఎన్టీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్, గల్లా నాగభూషయ్య, మహబూబాబాద్ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకులు కొండపల్లి రామచంద్రరావు, పినపాక తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టం నారాయణ దొర, బూర్గంపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావు, భద్రాచలం సిపిఎం నాయకులు నర్సారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వరరావు,భద్రాచలం టిఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ ,బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకట రెడ్డి , కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ,ఇంగువ రమేష్,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, టిఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి రమణా రెడ్డి ఐటిసి పరిశ్రమ కాంట్రాక్టర్లు పాకాలపాటి దుర్గాప్రసాద్, సత్యనారాయణ,టిఎన్టీయుసి ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొని పోటు రంగారావు గారిని సన్మానించడం జరిగింది.

## దసరా సెలవుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి


- ఎస్ఐ మేడా ప్రసాద్



**బూర్గంపహాడ్, సెప్టెంబర్22 ( ప్రజా జ్యోతి ):** దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని బూర్గంపహాడ్ ఎస్సె మేడ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు,విహార యాత్రలకు తరలి వెళ్లడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఆన్లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను ప్రత్యక్షంగా చూసుకోవచ్చన్నారు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మండలంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని సూచించారు.అవసరమైతే 100కు కాల్ చేయాలని కోరారు. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని తెలిపారు.

# సిండికేట్ సారథ్యంలో...

# బెల్ట్ షాపుల దండయాత్ర





- బెల్ట్ షాపుల వెనుక సిండికేట్ దందా
- వైన్ షాపుల్లో లేనివి.. బెల్ట్ షాపుల్లో లభ్యం!
- రాత్రింబవళ్లు చలామణి అవుతున్న మద్యం!
- వందల బెల్ట్ షాపులు...
- కోట్ల రూపాయల లావాదేవీలు...
- ప్రజల జీవనాలు ఉచ్చులో...
- ఇంకా... కల్తీ మద్యం అనుమానం !
- జిల్లాను పీడిస్తున్న మద్యం మాఫియా నెట్వర్క్..

కల్తి లిక్కర్ రూపుమాపడం, కొంత మద్యపాన నియంత్రణ, సర్కార్ ఆదాయం పెంచేందుకు ప్రభుత్వ వైన్ షాపులు ప్రారంభమయ్యాయి. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. అధికారికంగా ఉన్న వైన్ షాపుల చుట్టుపక్కల దాదాపు ప్రతి గ్రామం, ఏరియలోనూ అక్రమ బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్ల వెలసిపోతున్నాయి. వైన్ షాపుల్లో దొరకని బీర్, కోటర్లు బెల్ట్ షాపుల్లో మాత్రం రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటున్నాయి. అధికారికంగా మూసివేయాల్సిన చోట్లే మద్యం బహిరంగంగా అమ్మకాలు సాగుతున్నాయి. ఒక పక్క రోజువారీ కూలీలు, చిన్న రైతులు ఈ మద్యపు బారిన పడి జీవితాలు నాశనం చేసుకుంటే, మరో పక్క కోట్ల రూపాయల లావాదేవీలు సిండికేట్ జేబుల్లోకి వెళ్తున్నాయి. కోట్ల రూపాయల లావాదేవీలు, వందల బెల్ట్ షాపులు, వెనక సిండికేట్ మాఫియా.. ఇవి కలిసి జిల్లాలను మద్యం వ్యసనపు ఉచ్చులో పడేస్తున్నాయి. నియంత్రణ మాటలతో ప్రభుత్వం ఒక వైపు మాట్లాడుతుంటే, వాస్తవం మాత్రం అధికారుల అండదండలతో.. సిండికేట్ సారధ్యంలో.. బెల్ట్ షాపుల దండయాత్రే కొనసాగుతుంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

### భద్రాద్రి కేంద్రంగా దందా..

ఎక్సైజ్ శాఖ అంచనా ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా నెలకు రూ. 200 కోట్లకు పైగా అక్రమ మద్యం దందా జరుగుతోంది. ఇందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ వ్యాపారానికి కీలక కేంద్రంగా మారిందని ఉన్నత వర్గాల అభిప్రాయం. జిల్లా వ్యాప్తంగా కనీసం 450 బెల్ట్ షాపులు పనిచేస్తున్నాయని స్థానిక సంఘాలు చెబుతున్నాయి. ఒక్కో షాప్ రోజుకి 10 – 15 కేసులు అమ్ముతున్నట్టు లెక్కలేస్తే, నెలలో లక్షల సీసాలు చలామణి అవుతున్నాయి. ఒక్కొక క్వార్టర్ బాటిల్ పై ఎం ఆర్ పి ధర కంటే అదనంగా రూ. 20 సిండికేట్, రూ. 30 బెల్ట్ షాప్ వాళ్ళు అమ్ముకుంటున్నారు. అంటే ఒక్క క్వార్టర్ బాటిల్ (180 మిల్లీ) పై సుమారు రూ. 50 అన్నమాట. ఈ డబ్బులతో సిండికేట్ నిర్వాహకులు కోట్లు గణిస్తున్నారు. ఎక్కువగా వినియోగమయ్యే బీర్ బ్రాండ్లు, చిన్న కోటర్లు (180 మిల్లీ) వైన్ షాపుల్లో దొరకవు. అధికారికంగా లిస్టులో ఉన్నా, కస్టమర్ అడిగితే మాత్రం "స్టాక్ లేదు" అని చెప్పేస్తారు. కానీ అదే బ్రాండ్లు, అదే కోటర్లు బెల్ట్ షాపుల్లో అందుబాటులో ఉంటాయి. దీనివల్ల కస్టమర్లు తాము వెతుకుతున్న మద్యం కోసం తప్పనిసరిగా బెల్ట్ షాపులకే వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది ఒకవైపు ప్రజలను బెల్ట్ షాపులకు నెట్టేస్తూ, మరోవైపు సిండికేట్ దందాకు మరింత లాభాలు తెచ్చిపెడుతోంది. చర్యలు తీసుకోవలసిన అధికారులు మాముళ్ళ మత్తుల్లో మునిగితేలుతున్నారు.




### సాధారణ జీవనంపై ప్రభావం..

జిల్లాలో మద్యం బారిన పడుతున్న వారు ఎక్కువగా కూలీలు, చిన్నరైతులు. రోజువారీ సంపాదనలో సగం బెల్ట్ షాపుల్లో పోతున్నది. ఆర్థికంగా కుటుంబాలు కూలిపోతున్నాయి. అప్పులు, అనారోగ్యం, విద్య ఆగిపోవడం వంటి సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని బూర్గంపాడు, దుమ్ముగూడెం ప్రాంతాల్లో మద్యం బారిన పడి కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయిన వాస్తవాలు కొన్ని వెలుగులోకి వచ్చాయి. కొన్ని సందర్భాల్లో ఎక్సైజ్ శాఖ దాడులు చేసి బెల్ట్ షాపులను మూసేస్తున్నారు. నకిలీ సీసాలు, ఫేక్ లేబుళ్లు కూడా కొన్ని చోట్ల పట్టుబడ్డాయి. కానీ అంతిమంగా సిండికేట్ కేటుగాల్లదే పైచేయి అవుతోంది. జిల్లా ఎస్పీ కూడా ఇటీవల కొన్ని సందర్భాల్లో "బెల్ట్ షాపులు కట్టడి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం" అని ప్రకటించారు. కానీ ఫలితాలు మాత్రం కనపడడం లేదు. ఈ సిండికేట్ కేవలం అధికారిక సీసాల సరఫరాలోనే ఆగిపోతుందా? లేక మధ్యలో తప్పుడు కలపులు, కల్తీ మద్యం తయారీ కూడా జరుగుతోందా? —— అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో తిరుగుతున్నాయి. ఇటీవల కొన్ని చోట్ల ఫేక్ లేబుళ్లు, ఖాళీ సీసాలు బయటపడటం.. కొందరు మద్యంలో స్టేరయిడ్ కలుపుతూ దొరకడం ఈ అనుమానాలకు బలం చేకూర్చుతోంది.

### బెల్ట్ షాపుల వల్ల జిల్లాలో ఏర్పడుతున్న సమస్యలు

★ **హైవేలు, రోడ్ల పక్కన** – ప్రధాన రహదారుల వెంట రాత్రివేళ బెల్ట్ షాపులు బహిరంగంగా పనిచేయడం వల్ల వాహనదారులపై మద్యం ప్రభావం పెరిగి ప్రమాదాలు అధికమవుతున్నాయి.

★ **పల్లెలో వ్యసనం** – పల్లెలో నేరుగా దుకాణాలు ఉండటంతో కూలీలు, చిన్న రైతులు మద్యం మాయలో పడుతూ కుటుంబాలను అప్పుల బారిన పడేస్తున్నారు.

★ **యువతలో వ్యసన విస్తరణ** – బెల్ట్ షాపుల సులభ లభ్యతతో యువత బీర్, కోటర్లకు అలవాటు పడుతూ చదువు, ఉపాధిపై దృష్టి కోల్పోతున్నారు.

★ **ప్రజారోగ్యానికి ముప్పు** – ఈ సిండికేట్ కేతుగాల్ల బాటిల్స్ మార్పిడి, నకిలీ లేబుళ్లు వల్ల కల్తీ మద్యం తాగి అనారోగ్యం, లివర్–కిడ్నీ వ్యాధులు, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయి.

★ **కుటుంబ వివాదాలు** – వ్యసనం కారణంగా ఇంటికొచ్చే ఆదాయం మద్యం మీదే పోతూ, కుటుంబాల్లో తగాదాలు, హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయి.

★ **సామాజిక భద్రతపై దెబ్బ** – రాత్రి వేళ మద్యం తాగిన వారివల్ల గ్రామాల్లో గొడవలు, రోడ్లపై హడావిడి పెరిగి ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడుతోంది.

★ **ప్రభుత్వ ఆదాయానికి నష్టం** – అధికారికంగా వైన్ షాపుల్లో లభించాల్సిన బ్రాండ్లు బెల్ట్ షాపుల ద్వారానే అమ్మబడటం వల్ల ప్రభుత్వానికి వస్తే వసూళ్లు తగ్గిపోతున్నాయి.




## బెల్ట్ షాపులు ఉంటే చర్యలు

### జానయ్య (జిల్లా ప్రొహిబిషన్ అధికారి)



జిల్లాలో బెల్ట్ షాపులు ఉంటె మా దృష్టికి తీసుకురండి, చర్యలు తీసుకుంటాం. అధికారికంగా వాటికి ఎలాంటి పర్మిషన్స్ లేవు. అన్ని బ్రాండ్ల మద్యంను వైన్ షాప్ లోనే అమ్మాలి, వాటిని సిండికేట్ గా ఏర్పడి ఎవరైనా అమ్మితే ఆ అంశం పై కూడా కఠినంగా వ్యవహరిస్తాం. దీనిపై మా సిబ్బందితో విచారణ జరుపుతాం.